ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 4 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 13 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సిరిసిల్ల ఫస్ట్.. జహీరాబాద్ లాస్ట్!

పట్టణాల్లో 922కోట్ల ఆస్తి పన్ను వసూలు

2023-24కు లక్ష్యం రూ.1300 కోట్లు

70.92% వసూలు చేసిన అధికారులు



● 2లో

## కెమికల్ ఫ్యాక్టరీలో..

# భారీ పేలుడు

- -డైరెక్టర్ సహా ఐదుగురు కార్మికుల మృతి
- -పదుల సంఖ్యలో వర్కర్లకు గాయాలు
- -ఒక్కసారిగా పేలిన నాలుగు రియాక్టర్లు
- -పది కిలోమీటర్లు వినిపించిన శబ్దాలు
- -ఎగసిపడిన దట్టమైన పొగ, మంటలు
- -ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి
- -ఘటనాస్థలాన్ని సందర్శించిన మంత్రులు
- -బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర విచారం



**సంగారెడ్డి, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ శివారులోని ఎస్‌బీ ఆర్గానిక్స్ కెమికల్ పరిశ్రమలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా ఆయిల్ బాయిలర్ పేలడంతో మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి భవనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో పరిశ్రమ డైరెక్టర్ రవితోపాటు కార్మికులు నలుగురు దుర్మరణం చెందారు.

మిగతా 2లో..

## మిర్చి ధర ఢమాల్!

- -మార్కెట్లలో సీజన్ కనిష్టానికి రేట్లు
- -ఖమ్మంలో ఒక్కరోజే రూ.1,000 కిందకు
- -వరంగల్, గుంటూరులోనూ ఇదే పరిస్థితి
- -మిర్చి రైతుల్లో ఆందోళన
- -విదేశీ డిమాండ్ తగ్గడం వల్లేనా..!
- -సీజన్ ప్రారంభం నుంచి 5 వేలు పడిన ధర



**ఖమ్మం, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**

రైతులకు ఏటా సిరులు కురిపిస్తున్న ఎర్ర బంగారం మిర్చి.. ఈ సంవత్సరం ఊరించి ఉసూరుమనిపించింది. సీజన్ ప్రారంభంలో ఆశాజనకంగా ప్రారంభమైన ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టి ప్రస్తుతం కనిష్ఠానికి పడిపోయాయి. సాధారణంగా పంట తగ్గినప్పుడు ధర పెరగాల్సి ఉండగా... ఈ ఏడాది దిగుబడి తగ్గడంతో పాటు ధర కూడా తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత ఏడాది ఖమ్మం మార్కెట్‌లో సీజన్ ప్రారంభంలో గరిష్ఠంగా రూ.24 వేలు పలుకగా సీజన్ చివరిలో రూ.20 వేల వరకు చేరింది. ఈ సీజన్ ప్రారంభమైన డిసెంబరులో క్వింటాల్ రూ.22 వేల

మిగతా 2లో..

# రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు



**27 కోట్ల నగదు, 10 కోట్ల మద్యం స్వాధీనం**

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడి**

**కేంద్ర ఎన్నికల సంఘంతో వీడియో కాన్ఫరెన్స్**

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్‌కుమార్, కమిషనర్లు జ్ఞానేశ్వర్‌కుమార్, డాక్టర్ సుఖ్‌బీర్‌సింగ్ సంధు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సచివాలయం నుంచి సీఎస్ శాంతికుమారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, డీజీపీ రవిగుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలను శాంతికుమారి వివరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి

మిగతా 2లో..

## రాజ్యాంగ నాశనానికి

# మోదీ యత్నం

**అది జరక్కుండా 'ఇండియా' ఆపుతోంది: రాహుల్.. వయనాడ్ అభ్యర్థిగా అట్టహాసంగా నామినేషన్**

**వయనాడ్, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**

లోక్‌సభ ఎన్నికలు భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం జరుగుతున్న పోరాటమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రయత్నిస్తున్నారని, అది జరక్కుండా ఆపేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి కృషి చేస్తున్నాయని చెప్పారు. సోదరి ప్రియాంకా గాంధీ

మిగతా 2లో..



## మద్యం ప్రియులకు తీపి కబురు

### సిటీ మార్కెట్లోకి బయో లిక్కర్

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**

మద్యం ప్రియులకు ఇది ఒక తీపికబురే. ఆరోగ్యానికి ఎటువంటి హానీ చేయనటువంటి బయో లిక్కం అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ మార్కెట్లోకి బయో లిక్కర్?ని ప్రవేశపెడుతున్నట్టు బయో లిక్కర్స్ అండ్ డిస్టిల్లరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రకటించింది. ఈ మేరకు ఓ ప్రైవేటు హోటల్?లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బయో లిక్కర్స్ వ్యవస్థాపకులు డాక్టర్ బి శ్రీనివాస అమర్నాథ్, పలు బయో లిక్కర్ ఉత్పత్తులను విడుదల చేశారు.

మిగతా 2లో..



## వాటర్ ట్యాంకులో పడి

# 30 కోతులు మృతి

### అవే నీళ్లు తాగిన జనం



● 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్ రావుకు

# ఏడు రోజుల కస్టడీ

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతంగా నడుస్తోంది. ఈకేసులో ఏ4గా ఉన్న రాధాకిషన్ రావు కస్టడీ కోరుతూ.. పోలీసులు వేసిన పిటిషన్?పై

మిగతా 2లో..



# తెలంగాణకు మోదీ చేసింది శూన్యం

### రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ప్రధాన మంత్రి మోడీ తెలంగాణకు చేసింది శూన్యమని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డితో పాటు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ భవిష్యత్తుకు రానున్న పార్లమెంట్ ఎన్నికలే కీలకమన్నారు. దేశంలో మోడీ హయాంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రజాస్వామ్య మూలాలను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మోడీ తిరిగి అధికారంలోకి వస్తే దేశం ఇంకా ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రతిపక్ష సీఎంలను జైల్ కి పంపుతున్నారని,

మిగతా 2లో..

# కెమికల్ ఫ్యాక్టరీలో.. భారీ పేలుడు

సుమారు 30 మందికి గాయాలయ్యాయి.
ఘటన సమయంలో పరిశ్రమలో దాదాపు 60 మంది ఉండగా, దాదాపు 15 మంది కార్మికులు బాయిలర్ వద్దే పనిచేస్తున్నట్టు తెలిసింది. ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఎస్‌బీ ఆర్గానిక్స్ కెమికల్ పరిశ్రమ లో బాయిలర్ పేలిన శబ్దం పది కిలోమీటర్ల మేర వినిపించింది. దట్టమైన పొగలు, మం టలు వ్యాపించాయి. దీంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమీపంలోని పలు పరిశ్రమల్లో కూడా ఆస్తినష్టం సంభవించింది.

ప్రమాద సమయంలో విధులకు హాజరైన కార్మికులు ఎంతమంది ప్రమా దం బారిన పడ్డారో వివరాలు తెలియాల్సి ఉన్నది. ప్రమాదం విషయం తెలియగానే పరిసర గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. పేలుడు ధాటికి పరిశ్రమ భవనం పెద్దమొత్తంలో ధ్వంసమైంది. రేకులషెడ్లు, ఇనుపరాడ్లు ఎగిరిపడ్డాయి. పరిశ్రమ మొత్తాన్ని దట్టమైన మంటలు, పొగ కమ్మేయడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పడానికి తీవ్రంగా శ్రమించారు.

బాధితులకు ఎంఎన్‌ఆర్ ప్రైవేటు దవాఖానతోపాటు సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. ఘటనాస్థలాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి రాజనరసింహ, పర్యావరణ మంత్రి సురేఖ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సందర్శించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. సంగారెడ్డి ఎస్పీ చెన్నూరిరూపేశ్ సంఘటనా స్థలం వద్ద సహాయక చర్యలు చేపట్టారు.

పరిశ్రమలో పేలుడుపై సీఎం సమీక్ష
ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డిని ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్య సహా యం అందజేయాలని సూచించారు.

ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి
పరిశ్రమలో ప్రమాదం జరిగి పలువురు కార్మికులు మరణించడం పట్ల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. పేలుడులో తీవ్రంగా గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సైతం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# వాటర్ ట్యాంకులో పడి 30 కోతులు మృతి

**నల్గొండ, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**
అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పుడు ప్రజల ఆరోగ్యానికి చేటు తెచ్చేలా మారింది. వివరాల్లోకి వెళితే.. తాగునీటి వాటర్ ట్యాంకులో పడి దాదాపు 30-40 కోతులు మృతి చెందాయి. ఈ ఘటన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని హిల్ కాలనీలో ఆలస్యంగా వెలుగుచూసింది. విజయవిహార్ సమీపంలోని 200 గృహాలకు తాగునీరు సరఫరా చేసేందుకు నీటి సరఫరా విభాగం ఓ ట్యాంకు నిర్మించి పైన రేకులు వేశారు.
అయితే, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ట్యాంకులోని నీళ్లు తాగేందుకు కోతులు ప్రయత్నించాయి. ఈ క్రమంలోనే ట్యాంకులోకి దిగిన వానరాలకు బయటకు వచ్చే దారి దొరక్క.. అందులోనే మృతి చెందాయి. అయితే, ఆలస్యంగా మేలుకొన్న అధికారులు దాదాపు 30 కోతుల మృతదేహాలను గుర్తించి బయటకి తీశారు.

# మద్యం ప్రియులకు తీపి కబురు

ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస అమర్నాథ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ఇది మొట్టమొదటి బయో లిక్కర్ అని చెప్పారు. తులసీ, అల్లం, పసుపు, లవంగ, యాలుకలు, కలబంద వంటి ఆయుర్వేద పదార్థాలను కలిపి ఈ లిక్కర్?ని తయారు చేస్తున్నట్లు శ్రీనివాస అమర్నాథ్ తెలిపారు. దీనికి యూఎస్?ఎఫ్?డీఏ అనుమతి కూడా లభించినట్లు వెల్లడించారు. బయో విస్కీ, బయో బ్రాందీ, వైల్డ్ పాక్స్ విస్కీని తెలంగాణ రాష్ట్రంలో విక్రయించనున్నట్లు తెలిపారు.

అంతేగాక, ఈ ఉత్పత్తుల్లో ఎటువంటి సింథటిక్ రుచులు, రంగులను ఉపయోగించకుండా ఉత్తమ బొటానికల్స్, హై క్వాలిటీ స్పిరిట్, మాల్ట్, బయో ఆల్కలాయిడ్స్?తో వీటిని రూపొందించినట్లు తెలిపారు. మద్యపానం చేసే వారి అవయవాలపై చెడు ప్రభావం పడకూడదన్న లక్ష్యంతో వీటిని తయారు చేసినట్లు స్పష్టం చేశారు. అందరికీ ఆరోగ్య కరమైన జీవితం ప్రసాదించేందుకు ఈ ప్రయోగం చేశారమని నిర్వాహకులు చెప్పారు. అయితే, వీటి ధరలు తెలియాల్సి ఉంది.

# మిర్చి ధర ఢమాల్!

గరిష్ఠ ధర లభించగా.. ప్రస్తుతం రూ.18,700 జెండాపాటకు చేరుకుంది. వ్యాపారులు నాణ్యతను బట్టి రూ.15 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు. ఈ లెక్కన సీజన్ ప్రారంభంతో పోల్చుకుంటే ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.5 వేల వరకు నష్టపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

రెండు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి..
మిర్చి ధరల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఒకే పరిస్థితి కనిపిస్తోంది. ఖమ్మం మార్కెట్‌లో బుధవారం తేజా రకం మిర్చికి ఒక్కరోజే రూ.1,000 ధర పడిపోయింది. మార్కెట్‌లో క్వింటాల్ డీలక్స్ క్వాలిటీ మిర్చికి రూ.18,700 జెండాపాట పలుకగా మిగితా రకాలను వ్యాపారులు నాణ్యతను బట్టి క్వింటాల్ రూ.11 వేల నుంచి రూ.16,500 వరకు కొనుగోలు చేశారు. ముందురోజు క్వింటాల్ రూ.19,500 పలికిన మిర్చి ధర బుధవారం ఒక్కసారిగా రూ.1,000 తగ్గింది. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో క్వింటాల్ తేజా మిర్చి రూ.18,600 జెండాపాట నిర్ణయించగా, గుంటూరు మార్కెట్‌లో క్వింటాల్ రూ.19 వేలు, కర్నూలులో గరిష్ఠంగా రూ.14,519 పలికింది. కర్నూలు జిల్లాలోని ఆదోని మార్కెట్‌లో గరిష్ఠంగా రూ.12,101 లభించగా సగటు ధర రూ.8,001 పలికింది. ఈ నేపథ్యంలోనే రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటకు గిట్టుబాటు ధరలు దక్కకపోవడంతో మళ్లీ అప్పుల పాలవుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యత తగ్గిన మూడో కోత పంట..
మార్కెట్‌లో మిర్చి ధరలు ఇంత భారీస్థాయిలో తగ్గడానికి పంట నాణ్యత తగ్గడమే కారణమని వ్యాపారులు చెబుతున్నారు. మిర్చి పంటపై సీజన్ ప్రారంభంలో తామర పురుగు విజృంభించగా, కాత పూత దశలో మిచౌంగ్ తుఫాన్‌తో పంట దెబ్బతిన్నది. మరోవైపు పంట ద్వితీయార్ధంలో తీవ్ర సాగునీటి ఎద్దడి నెలకొనడంతో దిగుబడులు, పంట నాణ్యతపై ప్రభావం చూపింది. ప్రస్తుతం మార్కెట్‌కు వస్తున్న మూడో కోత కాయలకు చైనా, సింగపూర్, మలేసియా తదితర దేశాలు ఆర్డర్లు తీసుకోవడం లేదు. అక్కడ డిమాండ్ లేకపోవడంతోనే ధరలు దిగొస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఖమ్మం పరిసరాల్లో ఉన్న ముదిగొండ, మన్నెగూడెం గ్రామాల వద్ద ఉన్న చైనాకు చెందిన (మిర్చి నుంచి ఆయిల్ తీసే) ఫ్యాక్టరీలు సైతం ఈ ఏడాది తెరవకపోవడంతో మిర్చి ధరలపై ప్రభావం చూపిందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రైతులు కోల్డ్ స్టోరేజీల్లో తమ పంటను నిల్వ చేయడానికి మొగ్గు చూపుతున్నారు.

# తెలంగాణకు మోడీ చేసింది శూన్యం

దర్యాప్తు సంస్థలతో ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు.
కాంగ్రెస్ అకౌంట్స్ ఫ్రీజ్ చేసి ఎన్నికల ప్రచార ప్రక్రియకు ఇబ్బంది కలిగిస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ ప్రజలను మతపరంగా విడదీసి రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తుందన్నారు. విభజన చట్టంలో ఉన్న కోచ్ ఫేక్టరీ, ట్రైబల్ యూనివర్సిటీ ఇవ్వలేదని, బయ్యారం, ఐటీఐఆర్ రద్దు చేశారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీలోనే లేదని, ఆ పార్టీ లోక్ సభ ఎన్నికల అనంతరం మిగలదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికి ప్రమాదంలో ఉండటంతో కాంగ్రెస్ పై అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 7500 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్నారు.

సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో పనిచేస్తున్నామని, నీటి, కరెంట్ సమస్యలు రానియ్యమన్నారు. పార్లమెంటులోనే సీఏఏ, ఎన్ఆర్సి ని వ్యతిరేకించామని, అది తమ పార్టీ విధానమన్నారు. ఈనెల 6న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఎన్నికల ప్రచార సభ కు ఖర్గే, రాహూల్ గాంధీలు హాజరు కానున్నారని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షలాదిగా కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు అంజద్ అలీ, చకిలం రాజేశ్వర్ రావు, కేక్కిరేణి శ్రీనివాస్, గందురి రమేష్, శబరి, నరేందర్ నాయుడు, తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ నాశనానికి మోదీ యత్నం

వాద్రా వెంట రాగా.. బుధవారం వయనాడ్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 10.45 గంటలకు కన్నూర్ నుంచి ఇక్కడికి సమీపంలోని ముప్పయ్‌నాడ్ గ్రామంలోని హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్లో దిగారు. అక్కడ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి కాల్‌పేటలోని కొత్త బస్టాండ్ వద్దకు రోడ్డుమార్గంలో చేరుకున్నారు. అక్కడి నుంచి 11.30 గంటలకు భారీ రోడ్‌షోతో వయనాడ్‌లో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సివిల్ స్టేషన్ వరకు రోడ్‌షో నిర్వహించారు. ఆయన ఓపెన్ వాహనంపై నిలబడి కార్యకర్తలు, మద్దతుదారులకు అభివాదం చేశారు. ఆయన పక్కన ప్రియాంక, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, దీపా దాస్‌మున్షీ, ఎన్‌ఎసయూఐ ఏఐసీసీ ఇన్‌చార్జి కన్హయ్యకుమార్, కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్, కేపీసీసీ యాక్టింగ్ అధ్యక్షుడు ఎంఎం హసన్ తదితరులు కూడా ఉన్నారు. సివిల్ స్టేషన్ వద్ద రాహుల్ పార్టీ శ్రేణులనుద్దేశించి ప్రసంగించారు. వయనాడ్ కలెక్టర్-రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశాక విలేకరులతోనూ మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగాన్ని నాశనం చేయాలనుకునే శక్తులు బీజేపీ, ఆర్ఎసఎస్ ఒక వైపు..

వాటిని కాపాడే శక్తి (కాంగ్రెస్, ఇండియా కూటమి) మరోవైపు మోహరించాయని తెలిపారు. వయనాడ్ సమస్యల గురించీ ప్రస్తావించారు. గత దశాబ్ద కాలంలో ఏనుగులు, పెద్దపులుల దాడిలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. నియోజకవర్గ సమస్యలను ఎప్పటికప్పుడు దేశం దృష్టికి తీసుకొస్తున్నానని చెప్పారు. అద్భుతమైన చరిత్ర, సంప్రదాయాలు కలిగిన వయనాడ్ తనకు వెలుగు దివ్వెలా నిలిచిందన్నారు. గత ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజలు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞుడినని.. ఇప్పుడు 'న్యాయ్' శకంలోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో వారందరికీ తన శక్తిమేరకు సేవ చేసేందుకు తిరిగి కంకణబద్ధుడినవుతానని చెప్పారు. వయనాడ్ ప్రజలను చెల్లెలు ప్రియాంక మాదిరిగా తన కుటుంబంగానే పరిగణిస్తున్నానని.. ఓటర్లుగా చూడడం లేదని ఆ తర్వాత 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. క్రూర జంతువుల దాడులు, రాత్రివేళ ప్రయాణాలు, వైద్య కళాశాల సమస్యల పరిష్కారానికి కేంద్ర సర్కారు, కేరళలోని లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చానని.. కానీ అవి సానుకూల చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. కాగా.. గత ఎన్నికల్లో రాహుల్ తన సమీప సీపీఐ అభ్యర్థి పీపీ సునీర్‌పై 4 లక్షలకుపైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ దఫా సీపీఐ నేత అన్నీ రాజా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్‌తో తలపడుతున్నారు. కేరళలోని మొత్తం 20 లోక్‌సభ స్థానాలకు 26న పోలింగ్ జరుగనుంది.

వయనాడ్‌లో స్మృతి ప్రచారం

కేరళ బీజేపీ అధ్యక్షుడు సురేంద్రన్ రాహుల్‌కు పోటీగా వయనాడ్ లోక్‌సభ స్థానానికి గురువారం నామినేషన్ వేయనున్నారు. తర్వాత, రోడ్ షో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో స్మృతి ఇరానీ కూడా పాల్గొనున్నారు. 2019లో అమేథీలో స్మృతి ఇరానీ రాహుల్ గాంధీని ఓడించిన సంగతి తెలిసిందే. అప్పుడు వయనాడ్‌లో కూడా పోటీ చేసి గెలిచిన రాహుల్‌పై ఈసారి ఒత్తిడి పెంచడానికి ఆమె వయనాడ్‌లో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్
'ఘర్ ఘర్ గ్యారంటీ' ప్రారంభం
లోక్‌సభ ఎన్నికల వేళ.. కాంగ్రెస్ పార్టీ తమ 'పాంచ్ న్యాయ్- పచ్చీస్ గ్యారెంటీ'లను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సరికొత్త కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగానే తాజాగా.. 'ఘర్ ఘర్ గ్యారంటీ' పేరిట మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్‌తో కలిసి బుధవారం ఢిల్లీలోని ఉస్మాన్‌పూర్‌లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ హామీలపై సుమారు ఎనిమిది కోట్ల కుటుంబాలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఖర్గే తెలిపారు. 14 భాషల్లో ముద్రించిన 'పాంచ్ న్యాయ్ - పచ్చీస్ గ్యారెంటీ' కరపత్రాలను దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రతి కుటుంబానికీ చేరుస్తారని, వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తారని చెప్పారు. మోదీ గ్యారెంటీని ప్రజలు విశ్వసించట్లేదన్నారు. తప్పుదోవ పట్టించి, భ్రమల్లోకి నెట్టి మళ్లీ అధికారంలోకి రావాలనే వారికి ఈసారి ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

పూర్తిగా అదుపులో ఉన్నదని తెలిపారు. ఇప్పటివరకు రూ. 27.38 కోట్ల నగదు, రూ.10 కోట్ల విలువైన మద్యం స్వాధీన పర్చుకున్నామని వివరించారు. మర్చి 16 నుంచి ఇప్పటివరకు 6022 మందిని బైండ్ ఓవర్ చేశామని చెప్పారు.
ఓటరు చైతన్యంపై పలు శాఖలతో ఎంవోయూ
ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడంపై ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పించడానికి ఎన్నికల అధికారులు పోస్టల్ శాఖ, రైల్వే, పెట్రోలియం సంస్థలతో ఒప్పందం చేసుకున్నారు. బీఆర్‌కేఆర్ భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో సీఈవో వికాస్‌రాజ్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ తెలంగాణశాఖ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ పీవీఎస్ రెడ్డితో ఒప్పందం చేసుకున్నారు. రైల్వేశాఖ డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్ పీ భాస్కర్‌రెడ్డి, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు ఎన్నికల సంఘంతో ఒప్పందం చేసుకున్నారు.

పెట్రోల్ బంక్‌లలో హోర్డింగ్ ఏర్పాటుచేయడం ద్వారా ఓటింగ్ శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. రైల్వేస్టేషన్‌లో డిజిటల్ విధానంలో ప్రకటనలు ప్రచారం చేయనున్నారు. పోస్టల్‌శాఖ వారు ప్రత్యేకంగా పోస్టల్ స్టాంపులను రూపొందించడంతోపాటు ఇతర మార్గాల్లో ప్రచారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సంఘం జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, బీపీసీఎల్ ప్రతినిధి కేఎస్‌వీ భాస్కర్, ఐవోసీ ప్రతినిధి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

వారికి ఎన్నికల విధులు మినహాయింపు
రాబోయే ఆరు నెలల్లో పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపునిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ఉత్తర్వులు జారీచేశారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి వచ్చిన వినతి మేరకు ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకున్నది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్ రావుకు ఏడు రోజుల కస్టడీ

బుధవారం నాంపల్లి కోర్టు విచారించింది. రాధాకిషన్‌రావుకు 7 రోజుల పోలీసు కస్టడీకి అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గురువారం నుంచి 7 రోజుల పాటు రాధాకిషన్‌రావును పోలీసులు ప్రశ్నించనున్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావును నిందితులుగా చేర్చిన విషయం తెల్సిందే. కాగా, రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలను పొందుపరిచారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 2016లో ఎస్ఐబీ చీఫ్‌గా ప్రభాకర్‌రావును నియమించారని, అదే సామాజికవర్గానికి చెందిన అధికారులును ఏరి కోరి మరీ ప్రభాకర్ రావు తన టీంలో నియమించుకున్నట్లు నివేదికలో పొందుపరిచారు.

ప్రతిపక్ష నేతలు, వారి కుటుంబ సభ్యులు, వారి మద్దతుదారులు, వ్యాపారస్తులతో పాటు బీఆర్ఎస్ విమర్శకులు కూడా అధినేత నియంత్రణలోనే ఉండేలా ఈ బృందం నిఘా పెట్టినట్లు రాధాకిషన్‌రావు( రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. నల్గొండ నుంచి ప్రణీత్‌రావు, రాచకొండ కమిషనరేట్ నుంచి భుజంగరావు, హైదరాబాద్ సిటి నుంచి తిరుపతన్న, సైబరాబాద్ నుంచి వేణుగోపాల్‌రావును ఎస్ఐబీకి బదిలీ చేయించుకున్నారు. కీలకమైన టాస్క్‌ఫోర్స్ డీసీపీ పోస్టులో బీఆర్ఎస్ సుప్రీమో అదేశాలతో 2017లో రాధాకిషన్‌రావును నియమించారు. శాఖాపరమైన వ్యవహారాలతో పాటు రాజకీయ పరంగా నిఘా పెట్టేందుకు అతనికి ఆదేశాలు జారీ చేశారు. వీరు నలుగురూ తరుచూ కలుస్తూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు రాధాకిషన్‌రావు తెలిపారు. అంతేగాక, వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్?స్పెక్టర్?గా పనిచేస్తున్న గట్టుమల్లును, ప్రభాకరావు ఆదేశాల మేరకు ఎస్ఐబీకి బదిలీ చేశారు. వీరి కార్యకలాపాలను ఇతరులు గమనించకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునే వారని వెల్లడించారు.

# సమస్యల వలయంలో స్టడీ సర్కిళ్లు

**అధ్యాపకులు, స్టడీ మెటీరియల్‌కు కొరత**
**రెగ్యులర్ విధానంలో లేని డైరెక్టర్లు**
**లక్షల్లో ఉద్యోగార్థులు.. వందల్లోనే సీట్లు**
**రాష్ట్రంలో గ్రూప్ 1, గ్రూప్ 2, డీఎస్సీ, బ్యాంకింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు**
**స్టడీ సర్కిళ్లలో సీట్ల సంఖ్యను పెంచి, సౌకర్యాలు కల్పించాలంటున్న నిరుద్యోగులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 3:**
నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గ్రూప్ 1, గ్రూప్ 2, అధ్యాపక పోస్టులతో పాటు భారీ సంఖ్యలో బ్యాంకు ఉద్యోగాల భర్తీకి ఓ వైపు నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. మరోవైపు, ఉద్యోగార్థులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాల్సిన ఎస్సీ, ఎస్టీ, బీసీ శాఖల పరిధిలోని స్టడీ సర్కిళ్లు అరకొర సౌకర్యాలతో, సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అన్ని స్టడీ సర్కిళ్లు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్య అధ్యాపకుల కొరత. గ్రూప్ 1 సాధనకు అవసరమైన నైపుణ్యం ఉన్న అధ్యాపకులు స్టడీ సర్కిళ్లలో అందుబాటులో లేరని నిరుద్యోగులు వాపోతున్నారు. దీనికి తోడు చాలా కేంద్రాల్లో స్టడీ మెటీరియల్ కూడా పూర్తి స్థాయిలో లేదు. స్టడీ సర్కిళ్లను పర్యవేక్షించే డైరెక్టర్లు కూడా రెగ్యులర్ విధానంలో లేకపోవడం గమనార్హం. బీసీ శాఖ పరి?ధిలో రాష్ట్రవ్యాప్తంగా 13 స్టడీ సర్కిళ్లున్నాయి. వీటిలో ఒక్క హైదరాబాద్ పరి?ధిలో ఉన్న సెంటర్లో మాత్రమే పూర్తి స్టడీ మెటిరీయల్ అందుబాటులో ఉంది. ఈ 13లో 12 సర్కిళ్లకు డైరక్టర్లను కాంట్రాక్ట్ పద్ధతిలోనే నియమించారు. ఇక, ఉస్మానియా యూనివర్శిటీ ప్రాంగంణంలో ఉన్న స్టడీ సర్కిల్‌లో సివిల్స్ పరీక్షలకు అవసరమైన శిక్షణ మాత్రమే ఇస్తుండగా ఇక్కడ కేవలం 70-80మంది అభ్యర్థులకు మాత్రమే శిక్షణ పొందే అవకాశం ఉంది. మిగతా పరీక్షలకు ఇక్కడ కోచింగ్ ఇవ్వట్లేదు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల పరిధిలోని స్టడీ సర్కిళ్లలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.
ప్రైవేట్ కోచింగ్‌కు లక్షలు
స్టడీ సర్కిళ్లలో వసతులు అలా ఉంటే.. ఒక్కో స్టడీ సర్కిల్‌లో కేవలం 100-150 మందికి మాత్రమే శిక్షణనిస్తున్నారు. ఉద్యోగార్థులు మాత్రం లక్షల్లో ఉన్నారు. దీంతో, అభ్యర్థులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ప్రైవేటు సెంటర్లలో కోచింగ్ తీసుకుంటున్నారు. ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలన్న నిరుద్యోగుల ఆశను చూసి నిర్వాహకులు లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నారు. అధిక ఫీజులతో నిరుద్యోగులను హడలెత్తిస్తున్న కోచింగ్ సెంటర్లపైనా ప్రభుత్వం దృష్టి సారించాలని నిరుద్యోగ అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసిన ప్రభుత్వం.. స్టడీ సర్కిళ్లను పెంచి, వాటిల్లో సీట్లను పెంచి సౌకర్యాలను కల్పిస్తే ఎంతోమంది నిరుద్యోగులకు మేలు జరుగుతుందని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.
స్టడీ సర్కిళ్లను బలోపేతం చేయండి
'గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగల పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించింది. ఆ కారణంగానే రాష్ట్రంలోని స్టడీ సర్కిళ్లన్నీ అరకొర సౌకర్యాలు, అనుభవజ్ఞులైన శిక్షకులు లేక సతమతమవుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ స్టడీ సర్కిళ్లలో మాత్రం సౌకర్యాలను పెంచలేదు. ముఖ్యంగా స్టడీ సర్కిళ్లల్లో సీట్ల సంఖ్యను భారీగా పెంచాలి. సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలి. స్టడీ సర్కిళ్లను బలోపేతం చేయాలి' అని పీడీఎసయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ అన్నారు.



# సిరిసిల్ల ఫస్ట్.. జహీరాబాద్ లాస్ట్!

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**
ఆస్తి పన్ను వసూళ్లలో సిరిసిల్ల మునిసిపాలిటీ మొదటి స్థానంలో నిలవగా, జహీరాబాద్ మునిసిపాలిటీ చివరి స్థానంలో నిలిచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పట్టణ స్థానిక సంస్థల నుంచి ఆస్తి పన్ను కింద రూ.1300 కోట్లు వసూలు కావాల్సి ఉండగా, రూ.922 కోట్లను అధికారులు వసూలు చేశారు. మొత్తం పన్ను వసూళ్ల లక్ష్యంలో ఇది 70.92శాతం కావడం గమనార్హం. ఆర్థిక సంవత్సరం ముగింపు వేళ పట్టణ స్థానిక సంస్థల నుంచి ఆస్తి పన్ను వసూళ్లపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. మార్చి నెల చివరి మూడు రోజులు గంట గంటకు ఎంత వసూలు చేశారనే ప్రాతిపదికన పర్యవేక్షించారు. మార్చి 31వ తేదీన ఒక్క రోజే రూ.28 కోట్లు వసూలు చేశారు. 2022-23 ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం రూ.115 కోట్ల అదనంగా వసూలు చేసినట్లు పురపాలక శాఖ సంచాలకురాలు దివ్య తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్లకు సంబంధించి తొలి పది స్థానాల్లో సిరిసిల్ల, ఇల్లందు, హుజురాబాద్, ఐజా, దేవరకొండ, నర్సాపూర్, జమ్మికుంట, వాడపల్లి, పెద్దపల్లి, కోరుట్ల ఉన్నాయి. సిరిసిల్ల పరిధిలో రూ.5.61 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉంటే.. రూ.5.58 కోట్లు(99.52 శాతం) వసూలు చేశారు. చివరి పది స్థానాల్లో నిలిచిన వాటిలో జహీరాబాద్, నల్లగొండ, నకిరేకల్, జాలపల్లి, మిర్యాలగూడ, మహబూబ్‌నగర్, తాండూరు, బైంసా, ఖానాపూర్, చేర్యాల ఉన్నాయి. జహీరాబాద్‌లో రూ.16.70 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉంటే.. కేవలంరూ.5.81 కోట్లు ( 34.77 శాతం) వసూలు చేశారు. మొత్తం 140 పట్టణ స్థానిక సంస్థల నుంచి రూ.1300.07 కోట్ల ఆస్తి పన్నుకు గాను రూ.922.03 కోట్ల వసూలు చేయగా ఇంకా రూ.378.04 కోట్ల బకాయిలు ఉన్నాయి.

# వివిప్యాట్ల మెదటి ర్యాండమేజేషన్ ప్రక్రియ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు వి.పి. గౌతమ్



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 3 (అక్షరంన్యూస్)**

ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్లకు సంబంధించిన 1459

పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్ల మెదటి ర్యాండమేజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన అన్నారు. ఖమ్మం సెగ్మెంట్ పరిధిలోని 355 పోలింగ్ కేంద్రాలకు గాను 24 శాతం అదనంతో 440 బ్యాలెట్ యూనిట్లు, 440 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 497 వివిప్యాట్లు కేటాయించబడినట్లు, పాలేరు సెగ్మెంట్ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు గాను 24 శాతం అదనంతో 359 బ్యాలెట్ యూనిట్లు, 359 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 375 వివిప్యాట్లు, మధిర సెగ్మెంట్ పరిధిలోని 268 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 335 బ్యాలెట్ యూనిట్లు, 335 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 352 వివిప్యాట్లు, వైరా సెగ్మెంట్ పరిధిలోని 252 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 315 బ్యాలెట్ యూనిట్లు, 315 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 352 వివిప్యాట్లు, సత్తుపల్లి సెగ్మెంట్ పరిధిలోని 294 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 367 బ్యాలెట్ యూనిట్లు, 367 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 411 వివిప్యాట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. ర్యాండమైజేషన్ ప్రకారం ఇవిఎం లను వేరుచేసి, భద్రత నడుమ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారంతో సంబంధిత స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నట్లు తెలిపారు. ఖమ్మం, పాలేరు సెగ్మెంట్ల కు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, వైరా సెగ్నెంట్ కు సంబంధించి వైరా లోని సాంఘీక సంక్షేమ బాలిక రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి జ్యోతినిలయం హైస్కూల్ లో, మధిర సెగ్మెంట్ కు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్ట్రాంగ్ రూంలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన అన్నారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ కు 146 ఇవిఎం లను కేటాయించామన్నారు. ఈనెల 18 న నోటిఫికేషన్ వెలువడనున్నట్లు, ఈ నెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26న స్క్రూటిని, చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 8 నుండి హెల్ప్ డెస్క్ ప్రారంభించి, నామినేషన్ల ఫారాలు అందజేస్తామని, నామినేషన్ల దాఖలుకు ఇసిఐ నుండి వచ్చిన ప్రింటెడ్ ఫారం లు అందజేస్తామన్నారు. పోటీచేయు అభ్యర్థులు, దేశంలో ఎక్కడైనా ఓటుహక్కు కలిగివుండాలని, ప్రపోజర్లు ఆయా నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని అన్నారు. ఓటు ఉందో, లేదో తనిఖీ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు నమోదుకు ఏప్రిల్ 15 న చివరి గడువు ఉన్నప్పటికి, అప్పటి వరకు వేచిచూడక వెంటనే దరఖాస్తుచేసుకోవాలన్నారు. అనుమతుల కొరకు 48 గంటల ముందస్తుగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం తుది ఎలక్టోరోల్ పబ్లికేషన్ చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఫైనల్ పబ్లికేషన్ రాగానే కాపీ అందజేస్తామన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు, దీనిపై ఏజెంట్లకు అవగాహన కల్పించాలన్నారు. 85 సంవత్సరాలు పైబడినవారు, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్



ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం)పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాశ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధులు పాలడుగు టిఆర్. కృష్ణప్రసాద్, కొండబాల కరుణాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నామను గెలిపించి, పార్లమెంట్‌కు పంపిద్దాం..

**కసితో పని చేసి నామను గెలిపించాలి**
**నామ ను గెలిపించి కేసీఆర్ కు అండగా నిలుద్దాం.**
**ప్రజలు గోస పడుతున్నారు..**
**కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెడతారు..**
**పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సన్నాహక సమావేశంలో**
**నామ నాగేశ్వరరావు, తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర,**
**లింగాల కమలరాజ్, కొండబాల కోటేశ్వరరావు**



**ఖమ్మం / బోనకల్ తల్లాడ ఏప్రిల్ 3 (అక్షరంన్యూస్)**

మోసపోయామని ఇప్పుడు ప్రజలు గోస పడుతున్నారు... వారి ఆలోచనలతో ఏకీభవించి, కసి తో పని చేసి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బోనకల్ మండలం జానకీపురం గ్రామంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రజలు ఓట్లేసి ఇచ్చిన అధికారం వల్లనే రెండు సార్లు పార్లమెంట్ కు పోయి ప్రజల వాణిని, వారి గొంతుకగా వినిపించానని అన్నారు.నేను పార్లమెంట్ లో ఉన్నా ఎప్పుడూ జిల్లా ప్రజల జాసే ఉంటుందని అన్నారు. మళ్లీ మూడోసారి గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. కష్ట కాలం లో నన్ను గెలిపించి, కేసీఆర్ కు అండగా ఉండాలని పేర్కొన్నారు.కేసీఆర్ ఆశీర్వాదం తో పార్లమెంట్ లో ఎన్నో సమస్యలపై గళం విప్పి, కేంద్రంపై పోరాడి, అనేకమైనవి సాదించానని చెప్పారు.కాంగ్రెస్, బీజేపీ నుంచి గెలిచిన తెలంగాణ ఎంపీలు ఏనాడు రాష్ట్రం గురించి మాట్లాడిన సందర్భం లేదన్నారు. తన కృషి వల్లనే జిల్లాలో రాష్ట్ర రహదారులు జాతీయ రహరులుగా మారాయని, భద్రాచలం - కొవ్వూరు రైన్ కోసం 120 కి పైగా కేంద్రానికి లెటర్లు రాశానని, కేంద్ర మంత్రులను, అధికారులను పెద్ద ఎత్తున కలిసిన ఫలితంగా ఇవన్నీ సాధ్యమయ్యాయని అన్నారు. జిల్లా లో జరిగిన ప్రతి అభివృద్ధి లో నామ ముద్ర ఉంటుందని స్పష్టం చేశారు.10 ఏళ్లలో కేసీఆర్ దిశా నిర్దేశకత్వంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధిని సాధించిందని , వరి ఉత్పత్తి లో దేశంలొనే నెంబర్ వన్ ప్రగతి సాధించామని చెప్పారు. మాయ, మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వల్ల ఈ నాలుగు నెలల కాలంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలన వస్తే ఎలా ఉంటాదో గతంలో కేసీఆర్ చెప్పినట్లే కాంగ్రెస్ పాలన జరుగుతుందని, కష్టాలకు విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుతున్నారని అన్నారు.రైతు బిడ్డగా ప్రజల కష్టాలు దగ్గరగా కళ్లారా చూశాను... గత కాంగ్రెస్ పాలనలో కరెంట్, సాగు, తాగునీటి సమస్యలు తో పాటు అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఎప్పుడూ ధర్నాలు చేసే వారమని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు అవే పరిస్థితులు దాపురించాయని అన్నారు.కష్ట కాలంలో పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని, తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు కోరారు.

పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నామను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని, బోనకల్ మండలం నుంచి మంచి మెజార్టీ తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. నామ గెలిస్తేనే తెలంగాణ ప్రజల హక్కులు కోసం, పెండింగ్ నిధులు, ప్రాజెక్టులు , ఇతర సమస్యలు సాదించడానికి,పార్లమెంట్ లో జిల్లా వాణి వినిపించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నామ గెలిస్తేనే తెలంగాణ బిడ్డల ప్రయోజనాలు నెరవేరుతాయని మధు అన్నారు.

రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ నామ గెలుపు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరమన్నారు. నామను గెలిపించి కేసీఆర్ కు అండగా ఉండాలన్నారు. ఏదో జరుగుతుందని ప్రజలు ఆశించి, కాంగ్రెస్ ను గెలిపించారని, అదే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రు కాల్చి, వాత పెట్టబోతున్నారని అన్నారు. నామ గెలుపు ఒక మైలు రాయిగా నిలిచి పోతుందని అన్నారు.జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ కష్టకాలంలో నామను మంచి మెజార్టీతో గెలిపించుకుని, కేసీఆర్ కు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. అందరూ సమైఖ్య%శీ%గా కలసి పని చేసి, నామ కు మెజార్టీ తీసుకురావాలన్నారు.

పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బంధం



శ్రీనివాసరావు, బాణోత్ కొండ, మోదుగుల నాగేశ్వరరావు, జంగా రవి, గద్దల వెంకటేశ్వర్లు, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీనివాసరావు , తన్నీరు రవి, నామ సేవా సమితి నుంచి రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ను పార్టీ కార్యకర్తలు శాలువతో సత్కరించి, తమ అభిమానం చాటుకున్నారు.



# దుద్దెనపల్లిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్.

కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్03(అక్షరం న్యూస్):

మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో హుజురాబాద్ రూరల్ సీఐ వెంకట్,ఎస్ఐ జన్ను ఆరోగ్యం ల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర పోలీస్ బృందాలతో గ్రామంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ కవాత్ నిర్వహించినట్లు ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సిఐ వెంకట్ మాట్లాడుతూ.. ఎలక్షన్లను ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని అన్నారు,ఎస్ఐ ఆరోగ్యం మాట్లాడుతూ . ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియాలో ఒక వ్యక్తిపై,మతం పేరుతో కులం పేరుతో గాని వివాదాస్పదమైన ఎలాంటి పోస్టులు పెట్టకూడదని,చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేపడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# యస్.బి.ఐ.టి.లో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు..





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 3 (అక్షరంన్యూస్)**

విద్యార్థినిలు, స్త్రీలు పరిచయంలేని వ్యక్తుల కాల్స్, వీడియో కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డి.యస్.పి. సి. హెచ్.ఆర్. వి. ఫణీందర్ తెలిపారు. క్యూఆర్ స్కాన్, మెసేజ్ లలో వచ్చే లింక్ పై క్లిక్ చేయడం, ఒ.టి.పి వంటి విషయాలలో కూడా జాగ్రత్త వహించాలని వారు తెలిపారు. వీటి వలన ఆర్ధిక నష్టంతో పాటు పరువు నష్టం కూడా సంభవిస్తుందని వారు తెలిపారు. బ్యాంకింగ్ లావాదేవీలు జరిపేటప్పుడు ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవాలని వారు సూచించారు.

ఈ దశాబ్దంలో నేరాలు అధికంగా అంతర్జాలాన్ని ఉపయోగించి జరుగుతున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సైబర్ నేరాలపై అన్ని తరగతుల వారు అవగాహన కలిగి ఉండాలని వారు అభిప్రాయపడ్డారు. పరిచయం లేని వారి కాల్స్ మరియు టెక్స్ట్ సందేశాలపై అప్రమత్తంగా ఉండాలని వారు విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. అంతర్జాలంలో అభించే యాప్ను వినియోగించడం వల్ల ఎన్నో నేరాలు నమోదు అవుతునట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు.

ప్లేస్టోర్లో లభించే గేమ్ యాప్స్ మరియు నగదు గెలుపొందే యాప్పై జాగ్రత్త వహించాలని వారు తెలిపారు. ఇటువంటి యాప్స్ వినియోగదారుని ఆకర్షించేందుకు ఎన్నో ఎత్తుగడలు అవలంభిస్తామని వారు తెలిపారు.

ఖమ్మం పోలీస్ కమీషనరేట్ సైబర్ క్రైమ్ విభాగము వారి సహకారంతో నిర్వహించిన

ఈ అవగాహనా సదస్సు విద్యార్థులను అప్రమత్తం చేస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. మార్ఫింగ్, హాకింగ్, సోషల్ ఇంజనీరింగ్ అటాక్స్, మాల్వేర్స్ వంటి అనే అంశాలపై అవగాహన కల్పించామని వారు తెలిపారు. సమాజాన్ని సైబర్ నేరాలపై అప్రమత్తం చేసే యాప్ను విద్యార్థులు తయారు చేయాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ కార్యాలయంలో మీడియా సెంటర్ ప్రారంభించిన కలెక్టర్, సిపి..





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 3 (అక్షరంన్యూస్)**

లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా సెంటర్ లో ఏర్పాట్లను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, అదనపు పిఆర్వో వి. శ్రీనివాసరావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# భీమ్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం హుస్నాబాద్ రహదారి వంగర క్రాస్ వద్ద భీమ్ భవన్ నిర్మాణం కోసం దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కృషి చేస్తున్నారు. ఇటీవల దళిత ఐక్య వేదిక నాయకులు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కలిసి భీమ్ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. కాగా బుధవారం హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, దళిత సంఘ నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు స్థల పరిశీలన చేసేందుకు వచ్చినట్లు తెలిపారు. సంఘం నాయకులు సూచించిన ఆ స్థలంలో నద్దినాల భూమి ఉందని, మరోసారి సర్వేయర్ తో పూర్తి స్థాయిలో సర్వే చేయిస్తామని తెలిపారు. భీమ్ భవన్ కోసం ఇప్పటి వరకు ఎక్కడ భూమి కేటాయించలేదని అన్నారు. జిల్లా కలెక్టర్ వద్దకు వచ్చిన దరఖాస్తు నేపథ్యంలో స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు డ్యాగల సారయ్య, మాట్ల వెంకటస్వామి, రేణికుంట్ల బిక్షపతి, కండె సుధాకర్, తాళ్లపల్లి మధుకర్, ఎల్తూరి ప్రేమ్ రాజ్ తదితరులు ఉన్నారు.

# చిచ్చురేపిన.. 'బడా వ్యాపారుల' గలాట?

## సమాజాన్ని ఉద్ధరిస్తామని ఏర్పాటుచేసిన ఫోరం సమావేశం విందులోనే తన్నులాట...బయటకు తెలిస్తే పరువు పోతుందని అంతా గప్‌చుప్.....?

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 2/అక్షరం న్యూస్:**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బడా వ్యాపారులు,డాక్టర్లు మేధావులతో కలిపి ఏర్పాటు చేసిన ఫోరం క్రమశిక్షణ తప్పి ఫైటింగ్ లు చేస్తుంది. సరిగ్గా ఏడాది క్రితం ఏర్పాటుచేసిన సంస్థ ఇక్కడ ప్రజలకు చేసిందేమీ లేకపోగా సమాజంలో వైట్ కలర్ గా ఉన్న ఫోరం సమావేశంలోనే మందు మటన్ ముక్కలు సరిగ్గా వేయలేదని ఒక బడా వ్యాపారిపైనే దాడి చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది.అంతా ప్రముఖులు పాల్గొన్న సమావేశంలోనే ఒకరిపై ఒకరు బూతులు తిట్టుకుంటూ మటన్ ముక్కలు వేయలేదని గొడవ పడడం కోల్బెల్ట్ ఏరియాలో చర్చనీయాంశంగా మారింది ఏడాది పూర్తయిన సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసుకొని అనేక కార్యక్రమాలు నిర్వహించ డానికి గాను దిశా నిర్దేశం చేయాల్సిన సమయం లోనే ముఖ్యులు తన్నుకోవడం ఏ పరిణామాలకు దారి తీస్తుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.బడా వ్యాపారి సంస్థల్లో కార్య నిర్వహణలో ఉన్న వ్యక్తిపై దాడి చేసిన ఈ విషయమై మిన్నకుండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇదిలా ఉంటే ప్రస్తుత కార్యవర్గాన్ని పూర్తిగా రద్దుచేసి కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని ఆ సంస్థలోని ముఖ్యులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుంధి.



## పెద్దపల్లి పార్లమెంటు గడ్డ కాంగ్రెస్ అడ్డ

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్
### మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించబోతున్నాం- ఎమ్మెల్యే మక్కాన్సింగ్



**జ్యోతి నగర్ ఏప్రిల్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మే 13 వ తేదీ న జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. హైదరాబాదులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థిగా డిక్లరేషన్ చేసిన లిస్వర్గీయ కాకా వారసులు చెన్నూరు ఎమ్మెల్యే లిగడ్డం వివేక్‌లి కుమారుడు గడ్డం వంశీకృష్ణ ని పెద్ద పెల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో రామగుండం నియోజకవర్గంతో పాటు మిగిలిన నియోజకవర్గాల ప్రజలతో మమేకమై మా గెలుపు కోసమైతే ఏ విధంగా పనిచేశామో అంతకన్నా రెట్టింపు ఉత్సాహంతో అఖండ భారీ మెజారిటీతో గెలిపించుకోబోతున్నామని అన్నారు. పెద్ద పెల్లి పార్లమెంటు స్థానం అంటే అది కాంగ్రెస్ పార్టీ అడ్డ అని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న జనాదరణ రేపు ఓటు బ్యాంకు రూపంలో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా తీర్పు చెప్పబోతున్నారని పెద్ద పెల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ విజయం నల్లేరుపై నత్త నడకేనని మంత్రివర్యులు శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలమంతా కలిసికట్టుగా ఐక్యంగా ముందుకు వెళుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విజయానికి మా శాయ శక్తుల పని చేస్తామని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తో పాటు ఎమ్మెల్యేలు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, విజయ రమణారావు, గడ్డం వివేక్ గడ్డం, వినోద్ కొక్కిరాల ప్రేమ్ సాగర్,గడ్డం వినోద్ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు,, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాంతరావు



**మద్నూర్ /ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియశిలా యువ నాయకుడు సచిన్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే కాంత రావు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రోజున హైదరాబాద్ లోని ఎమ్మెల్యే ఇంట్లో సచిన్ పుట్టిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే కాంత రావు స్వయంగా కేక్ కట్ చేసి సచిన్ కు కేక్ తినపించి పుట్టిన శుభాకాంక్షలు తెలిపారు. సచిన్ ఎమ్మెల్యే కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. సచిన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుల బృందం సభ్యులు పరమేష్ పటేల్, బల్లురే శివ, సాయి పటేల్ , మహేష్, సాయిబాబా, అజీమ్ , తదితరులు ఉన్నారు.

## వడదెబ్బపై అవగాహన కల్పించాలి

### అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్):**
ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అందుకు వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని హన్మకొండ అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం మండలంలోని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. వడదెబ్బ గూర్చి ప్రజలకు వైద్య సిబ్బంది ఇస్తున్న సేవలను గూర్చి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏఎన్ఎం లతో కలిసి వడగాలుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, వైద్యులు డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, వైద్య సిబ్బంది కే ఎల్ ఎన్ స్వామి, సుజాత, మౌనిక, స్వప్న పాల్గొన్నారు.

## ఎన్నికల స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాల పరిశీలన



**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**
జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూములు,కౌంటింగ్ రూమ్ ఏర్పాట్ల పనులను,అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్ళే రూట్ మ్యాప్,భద్రత తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని తగు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.భువనగిరి డివిజన్ పంచాయితీరాజ్ ఇంజనీరు గిరిధర్,సర్వే ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టరు మధుసూదన్ లతో కలిసి పరిశీలించి తగిన సూచనలు,సలహాలు చేశారు.

## సిద్దిపేటలో బీఆర్ఎస్‌ను బొందపెడుతాం

### సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కు చెందిన ముగ్గురు మున్సిపల్ కౌన్సిలర్లు



**సిద్ధిపేట, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**
సిద్ధిపేట నుంచి చాలామంది టచ్ లో ఉన్నారుమున్సిపల్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతాంపార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ మూతపడటం ఖాయంఅని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారుసిద్ధిపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని బొంధపెడుతామని దాంతోపాటు కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. హైదరాబాదులో బుధవారం పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు సిద్ధిపేట డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ తో కలిసి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో సిద్ధిపేటకు చెందిన ముగ్గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు సాకి బాలలక్ష్మిఆనంద్ శ్రీదేవిబుచ్చిరెడ్డి రియాజ్ లు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సీఎం రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ మాట్లాడుతూ పదేళ్ల పాలనలో మాజీ సీఎం కేసీఆర్ హరీష్ రావు కేటీఆర్ లు రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని అన్నారు. వారి పాలన పట్ల ప్రజలంతా విసుగు చెంది ఉన్నారని అందుకే కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు ఇతర కౌన్సిలర్లు కూడా తమతో టచ్ లో ఉన్నారని అన్నారు. తమ సంఖ్యాబలం పెరగగానే మున్సిపల్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని అన్నారు. మున్సిపల్ లో చాలా అవినీతి జరిగిందని అందుకు బాధ్యులైన వారిపై విచారణ చేయించి కటకటాల వెనక్కి పంపుతామని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారని కానీ అధికారంలోకి రాగానే లక్షల కోట్లు అప్పులు చేసి మిగులు బడ్జెట్తు ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చి రాష్ట్రాన్ని దౌర్భాగ్య స్థితికి తీసుకొచ్చిన కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని ఎన్నికల తర్వాత ఆ పార్టీ మూతపడిపోవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే బిఆర్ఎస్ నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి గయాజుద్దీన్ షాబుద్దీన్ ఖలీముద్దీన్ తదితరులు నాయకులు పాల్గొన్నారు

## పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం వివి పాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి,రిజ్వాన్ భాషా షేక్



**జనగామ, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పార దర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోమొదటి దశ ఈవిఎం, వివి ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు బుధవారం కలెక్టర్ కార్యాలయంలోనివీడియోకాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్,ఆర్డీవోలతో కలసి జిల్లా కలెక్టర్ ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమై జేషన్ప్రక్రియ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారతఎన్నికల కమి షన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పార్ల మెంట్ ఎన్నికలలో భాగంగా జనగామ జిల్లాలో మొదటి ఈవిఎంలర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా చేపట్టామని తెలిపారు.జిల్లాలోని 98-జనగాం, 99-ఘన్పూర్ స్టేషన్, 100-పాలకుర్తి నియోజక వర్గాలకు సంబంధించి869పోలింగ్ కేంద్రా లకు ఆన్లైన్ ద్వారా ఈవీఎంలను కేటాయిం చడం జరిగి ందన్నారు.జనగాంనియోజక వర్గం పరిధిలో278పోలింగ్ కేంద్రాలకు గాను 347కంట్రోల్ యూ నిట్లు,347 బ్యాలెట్ యూనిట్లు389 వి.వి.ప్యాట్ లు అదే విధంగా ఘన్పూర్ స్టేషన్ నియోజకవర్గానికి సంబం ధించి 295 పోలింగ్ కేం ద్రాలకు కాను 368 కంట్రోల్ యూనిట్ లు,368బ్యాలెట్యూనిట్లు, 413 వి.వి.ప్యాట్ లను,పాలకుర్తి నియోజక వర్గానికి సంబంధించి296పోలింగ్కేంద్రాలకు కాను 370 కంట్రోల్ యూనిట్ లు, 370 బ్యాలెట్ యూనిట్లు, 414 వి.వి. ప్యాట్ లను, మొత్తంగా 869 పోలింగ్ కేంద్రాలకు 1085 బ్యాలెట్ యూనిట్లు 1085 కంట్రోల్ యూనిట్లు,1216 వివి ప్యాట్లకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్లైన్ విధా నం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు.మొదటి ర్యాండమైజేషన్ కు సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా పార్టీప్రచారంలో విని యోగించే సామాగ్రికిసంబంధించిరూపొందిం చిన ధరల పట్టికలను పార్టీ ప్రతినిధులకు అందిస్తూ దానిపై అభ్యంతరాలనుసత్వరమే అందించాలన్నారు.ఈకార్యక్రమంలో ఘన్పూర్ స్టేషన్, జనగాం ఆర్డీవోలువెంకన్న, కొమరయ్య, కలెక్టరేట్ ఏవో రవీందర్ ఎన్ని కల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరావు, తహసిల్దార్లు, ఈడీఎం దుర్గారావు ఎన్ఐసి జాయింట్ డైరెక్టర్ అఖిలపక్ష పార్టీల ప్రతి నిధులు కాంగ్రెస్ చెంచారపు శ్రీనివాసరెడ్డి, భారత రాష్ట్ర సమితి రావెల రవి, భారతీయ జనతా పార్టీ ఏగుర్ల విజయభాస్కర్, సిపిఎం విజయేందర్, జోగు ప్రకాష్, టిడిపి తేజావత్ అజయ్ కుమార్, బిఎస్పి మడిపడిగే. చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ లోకసభ నాయకులతో సీఎం సమీక్ష సమావేశం

కష్టపడండి.. కలిసికట్టుగా ముందుకు సాగండి..
మెదక్ సీటు మనకు ప్రతిష్టాత్మకం..
మహానేత ఇందిరా గాంధీ ప్రాతినిథ్యం వహించిన స్థానం
మెదక్ లో పార్టీ కి పూర్వవైభవం తీసుకుని వద్దాం..
సీటును కాంగ్రెస్ ఖాతాలో వేద్దాం..
మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



**మెదక్ ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)**
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జి లు శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి నివాసంలో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గల ఇంచార్జిలు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహానేత ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం మనకు ప్రతిష్టాత్మకమని ఈ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి గెలిపించాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, బిజెపి పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందని ఇదే అదనుగా నాయకత్వమంతా కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజలలో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందని ప్రచారంలో మన పథకాలే ప్రచారస్త్రాలుగా వినియోగించుకొని విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పఠాన్ చెరు ,నర్సాపూర్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జిలు కాటా శ్రీనివాస్ గౌడ్,రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ,పూజాల హరికృష్ణ, నాయకులు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ లు బూత్ స్థాయి ఏజెంట్స్ నియమించాలి

**ఆర్డీఓ గంగయ్య**



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -03 అక్షరం న్యూస్

రాజకీయ పార్టీ లు బూత్ స్థాయి ఏజెంట్స్ ని నియమించుకోవాలనీ ఆర్డీఓ బి.గంగయ్య తెలిపారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీఓ బి.గంగయ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిఆర్డీఓ మాట్లాడుతూ,లి 2024 ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 14 లోగా ఓటర్ గా నమోదు చేసుకోవాలని, అలాగే ఒక పోలింగ్ బూత్ నుండి మరొక బూత్ కు బదిలీ చేసుకోవడానికి అవకాశం ఉన్నదని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు అయి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలని, బూత్ స్థాయి ఏజెంట్స్ ని నియమించుకోవాలని ఆర్డీఓ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉత్పత్తి లో దేశంలోనే రెండవ స్థానంలో నిలిచిన కేటిపిఎస్ 7వదశ

**కేటిపిఎస్ 7వ దశ చీఫ్ ఇంజనీర్ ను సన్మానించిన టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్: చారుగుండ్ల రమేష్**



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.03/ అక్షరం న్యూస్‌బీ విద్యుత్ ఉత్పత్తిలో 85.54 పిల్ ఎఫ్ తో దేశంలోనే రెండవ స్థానంలో నిలిచిన కేటిపిఎస్ 7వదశ కర్మాగారం.విద్యుత్ ఉత్పత్తి లో దేశంలోనే రెండవ స్థానంలో మరియు తెలంగాణాలో మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా 7వ దశ చీఫ్ ఇంజనీర్ పి.వెంకటేశ్వరరావు ను టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ , జెన్కో సెక్రటరీ చారుగుండ్ల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి వారికీ బోకే ఇచ్చి సన్మానము చేసి అభినందించారు. ఈసందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతు ఇది అందరి సమిష్టి విజయమని, కార్మికుల , ఇంజినిర్ల, ఉద్యోగుల మరియు ఆర్టిజన్స్ కార్మికుల సమిష్టి కృషి అని కొనియాడారు. అనంతరం టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ , జెన్కో సెక్రటరీ చారుగుండ్ల రమేష్ కార్మికుల సమస్యలను చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో కేటిపిఎస్ 7వ దశ ఉద్యోగులందరికీ పి.ఎల్.ఎఫ్ ఇప్పించాలని , కేటిపిఎస్7వ దశలో పనిచేస్తున్న ఆర్టిజన్స్ కు డ్రెస్ క్లాత్ ఇవ్వాలని ,డిసీజ్ డిపెండెంట్ కోటాలో ఇవ్వవలసిన ఉద్యోగాలు గతంలో రద్దయ్యాయని, రాద్దాయిన ఉద్యోగాల విషయంలో నిర్ణయం తీసుకొనవాలని కోరారు. వీటిపై సానుకూలంగా స్పందించి చీఫ్ ఇంజనీర్ త్వరలో కొత్త జెన్కో బోర్డు వచ్చిన అనంతరం ఉద్యోగులకు పి.ఎల్.ఎఫ్ ఇప్పిస్తామని , ఆర్టిజన్స్ కు 15 రోజులలో డ్రెస్ క్లాత్ ఇస్తామని , రిజెక్ట్ అయిన డిపెండెంట్ కోట ఉద్యుగులకు తగు న్యాయం చేయుట కొరకు వారి దరఖాస్తులు విద్యుత్ సౌధకు పంపిస్తామని, దీని కొరకు మరల ధరఖాస్తు చేసుకొన అవసరం లేదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ 7 వ దశ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు తోట కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, కోశాధికారి అచ్చ కోటిలింగం. రాష్ట్ర ఉపాధ్యక్షులు దంచనాల రాంబాబు, జెన్కో నాయకులు ధర్మపురి నాగేశ్వరరావు, బొల్లి వెంకటరమణ, రీజినల్ నాయకులు నారం దాసు వెంకటేశ్వర్లు, లక్ష్మీ నర్సు, రవీందర్, రషీదా భాను, పద్మాకర్ రాజు, జార్జ్, దుంపటి శ్రీను, భానుమూర్తి, బాల కృష్ణ రెడ్డి ఆర్టిజన్ నాయకులు నాగరాజు, జగదీష్, పోతురాజు, ఇందు అనిగంటికృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ బారిన పడి ఆర్థికంగా నష్టపోవద్దు

**సైబర్ క్రైం సీ ఐ వేంకటేశ్వర్లు.....**



మహబూబాబాద్ /పాఖాల్ కొత్తగూడ/ ఏప్రిల్ 03/ అక్షరం న్యూస్:-

రోజు రోజుకు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది మంచితో పాటు చెడు అనర్థాలకు గురై చాలా మంది అవగహన లోపంతో ఇబ్బందులతో పాటు ఆర్థికంగా నష్ట పోతున్నారు అని గూడూరు సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం గాంధీనగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో సైబర్ క్రైమ్, చట్టాలు, డయల్ 100, భవిష్యత్తులో జరగబోయే నేరాలపై అవగహన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా సి ఐ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరగాళ్లు రోజు రోజు ఒక కొత్త పరిజ్ఞానంతో జనాలను మోసం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరు మొబైల్ వాడకం ఎక్కువగా వ్యసనంగా మారడం వల్ల సైబర్ నేరగాళ్లు ఏదో ఒక మెసేజ్ పంపిస్తూ క్లిక్ చేయాలంటూ లేదా ఫోన్ చేసి మీకు ఆధార్ అప్డేట్ చేస్తున్నాము ఓ టీ పి చెప్పాలంటూ ఇలా రకరకాలుగా మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. చాలా మంది అమాయకులు వారి మాటలను నమ్మి మోసపోతున్నారు. అదేవిధంగా డయల్ 100 గురించి వివరించారు బాలికలు, మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర సమయంలో 100నెంబర్ కు డయల్ చెస్తే పోలీసులు వెంటనే స్పందించి ఆ ప్రదేశానికి చేరుకొని ఏ విధంగా కపడుతారో వివరించారు. మరియు చట్టాలు, భవిష్యత్తులో ఎదుర్కొనే నేరాల గురించి కళ్ళకు అద్దినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సీ ఐ బాబురావు, సైబర్ క్రైమ్ ఎస్సై కొత్తగూడ ఎస్సై వి దిలీప్ పాల్గోన్నారు.

# నిరుపేద పద్మశాలి వధువు వివాహం కి సహాయం చేసిన పద్మశాలి కుల సంఘం లు

**సాంబారి కావ్య వివాహం రోజున ఆర్థిక సహాయం చేసిన పలు పద్మశాలి సంఘం నాయకులు, సంఘాలు**



చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలోని నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన సాంబారి కావ్య వివాహానికి జిల్లా పద్మశాలి సంఘం కరీంనగర్ వారు 18000 రూపాయలు ను,పట్టణ పద్మశాలి సంఘం కరీంనగర్ వారు 11000 రూపాయలు,పద్మశాలి సంక్షేమ వెల్ఫేర్ ట్రస్ట్ కరీంనగర్ వారు 8000 రూపాయలు ను,కోపా కరీంనగర్ లు 6000 రూపాయలు,నేత బజార్ కమిటీ కరీంనగర్ వారు 5000 రూపాయలు,మండల పద్మశాలి సంఘం చొప్పదండి 2500 రూపాయలు,రుద్ర సుదర్శన్ 3300 (50 కేజీల బియ్యం ), కొత్తపల్లి పద్మశాలి యువజన సంఘం వారు 3300 ( 50 కేజీల బియ్యం) అనుబంధ సంఘాలు, కుల బాంధవుల ద్వారా వచ్చిన 31,210 రూపాయలు, అలాగే పద్మశాలి కుల బాంధవులు అందరూ కూడా వివిధ మొత్తం లో ఆర్థిక సహాయం అందచేసిన మొత్తం రూపాయలు 88310 రూపాయలు. వధువు వివాహము కి ఆర్థిక సహాయం చేసిన దాతలు అందరికీ కూడా పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు ను పద్మశాలి సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లాల క్రిష్ణహరి తెలియచేసారు.

# వరంగల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా... పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



హన్మకొండ జిల్లా /భవాని నగర్ /అక్షరం న్యూస్

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బుదవారం హన్మకొండ భవాని నగర్ లోని వారి గృహం లో పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం గ్రామ, వార్డు, డివిజన్, పట్టణ, మండల స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయుటకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దిశా నిర్దేశనం చేసారు మారిన రాజకీయ సమీకరణాలు నేపథ్యం లో ఏ ఐ సి సి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని కడియం కావ్యను ప్రకటిస్తూ నిర్ణయం తీసున్నందున పార్టీ నిర్ణయానికి కట్టుబడి ప్రతీ కార్యకర్త వ్యక్తిగత అభిప్రాయాలను పక్కకు పెత్తి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం సమష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యం గా బీ ఆర్ ఎస్ ను బొందపెట్టాలి బీజేపీ ని ఎదుగానివ్వకూడదనే ధ్యేయం తో కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని అన్నాడు.కాంగ్రెస్ పార్టీకి విదేయుడుగా పనిచేస్తున్న శ్రీ దొమ్మాటి సాంబయ్య గారి పార్లమెంట్ టిక్కెట్ ఇవ్వాలని కొరుకున్నామని బీజేపీ కేంద్ర నాయకత్వం వివిధ రాష్ట్రాల లోని కాంగ్రెస్ ప్రభుత్వాలను కూల్చే కుట్రలను పసిగట్టి రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ, బీజేపీ ల ఎత్తుగడలను పసిగట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడు కునేందుకు రాస్త్రంలో బీ ఆర్ ఎస్ బలం తగ్గించేందుకు బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ లోకి చేర్చుకోవాలని ఏ ఐ సి సి నిర్ణయం తీసుకోని శ్రీ దొమ్మాటి సాంబయ్య గారికి సముచిత గౌరవం ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు కడియం కావ్య గారిని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటిస్తూ ఏ ఐ సి సి తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించాలని కష్టమైన భాధ ఉన్నా ఏ ఐ సి సి నిర్ణయాన్ని క్రమశిక్షణ గల ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కట్టుబడి ఉండాల్సిందేనని అన్నాడు.వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధిలో నాతో పాటు కడియం శ్రీహరి పాత్ర మరువలేనిదని వరంగల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ద్వారా పరకాల నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని వ్యక్తిగత భేదాభిప్రాయాలు పక్కన పెట్రి ప్రతిఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలనికొరాడు.మంద కృష్ణ మాదిగ ఎస్ సి లలో సెంట్ మేంట్ రోల్ చేసిమాడిగా కులాన్ని రెచ్చగొట్టి కడియం శ్రీహరి గారిని మాదిగలకు దూరం చేయాలని రాజకీయ కుట్రతో వ్యవహరిస్తున్నారని ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం మంద కృష్ణ అని విమర్శించారు. కడియం శ్రీహరిని మాదిగల వ్యతిరేకి అని మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ కు టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు ఇదే కడియం శ్రీహరి వద్దకు వచ్చి ఏ బీ సి డి వర్గీకరణ పై మాట్లాడి చంద్రబాబును ఒప్పించి ఏ బీ సీ డీ వర్గీకరణ తీర్మానాన్ని అసెంబ్లీ లో చేసిన విషయం నీవు మరిచిన మాదిగ సమాజం మర్చిపొదని నీవు బీజేపీ ముసుగులో మాట్లాడు చున్నావని సమాజం గ్రహిస్తుంది ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విమర్శించారు.10 సంవత్సరాలుగా ఎన్నో కష్ట నష్టాలకు ఆర్చి కేసులకు భయపడకుండా కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన ప్రతి యొక్కరిని కుటుంబ పెద్దగా కడుపులో పెట్టుకొని కాపాడు కుంటానని పోటీ తత్వంతో పని చేసి పరకాల నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరాడు.

# నయీం నగర్ నాలల అభివృద్ధి పనులను పరిశీలించిన నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ జిల్లా /నయీమ్ నగర్ /అక్షరం న్యూస్ :హన్మకొండ నగరంలో వరద ముంపు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులతో నగరంలోని నయీం నగర్ వద్ద కరీం నగర్ రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నేడు పరిశీలించారు. నగరం లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేసి విధంగా కృషి చేయాలని అన్నారు వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందకు కృషి చేయడం జరుగుతుందని అన్నాడు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, గుంటి శ్రీనివాస్, తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, చీకటి శారద ఆనంద్, పోతుల శ్రీమాన్, మానస రాంప్రసాద్ . మాజీ కార్పోరేటర్ వీరగంటిన రవీందర్, డాక్టర్ శ్రవణ్, రాహుల్ రెడ్డి, నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, నలుబోల సతీష్, మౌటం సత్యనారాయణ పల్లె రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

- చిన్న తాండ్రపాడు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన
- అయిజ ఎస్సై విజయ్ భాస్కర్
- చిన్న తాండ్రపాడు మాజీ ఉప సర్పంచ్ మహేష్ నాయుడు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్03/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలంలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో ఉగాది పండగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు అయిజ ఎస్సై విజయ్ భాస్కర్,చిన్న తాండ్రపాడు మాజీ ఉప సర్పంచ్ మహేష్ నాయుడు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మనిషి ఆరోగ్యంగా మరియు మానసికంగా ఎదగడానికి ఎంతోగానో ఉపయోగ పడతాయి అని అన్నారు. శారీరక దృఢత్వం (ఫిట్ నెస్) ఆటలు బాగా ఆడటం వలన శారీరకంగా శ్రమ కలుగుతుంది. కాబట్టి ఎముకలు, కండరాలలో పెరుగుదల ,మంచి రక్త ప్రసరణ మీ వయసుకు తగ్గ బరువు, అలాగే మెదడు గుండె కూడా చక్కగా పనిచేస్తాయి అని అన్నారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజం వాటిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. అలాగే చిన్న తాండ్రపాడు గ్రామం నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి లో క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామలే దేశానికి పట్టుకొమ్మలు,వజ్రాల లాంటి క్రీడాకారులు గ్రామాల నుంచే పుట్టుకొచ్చి ఈరోజు జాతీయ స్థాయిలలో అంతర్జాతీయ స్థాయిలలో పోటీ పడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో వంశీని భారీ మెజార్టీతో గెలిపిస్తాం మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 03 అక్షరం న్యూస్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలియజేశారు బుధవారం హైదరాబాద్ లోని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం పార్లమెంట్ ఇంచార్జ్ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారని వంశీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు కాంగ్రెస్ శ్రేణులంతా వంశీ గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు మీడియా సమావేశంలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు విజయ రమణారావు ప్రేమ్ సాగర్ రావు మక్కాన్సింగ్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గడ్డం వినోద్ గడ్డం వివేక్ లతోపాటు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలి

-తహసిల్దార్ జాహిద్ పాషా

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 3 అక్షరం న్యూస్ : అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగిన వారందరూ ఎన్నికల్లో తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినిగించుకోవాలని తహసిల్దార్ జాహిద్ పాషా అన్నారు. మండల కేంద్రం గంగారం, లక్ష్మీపూర్ గ్రామాలలో బుధవారం గ్రామ సభల సందర్భంగా ప్రత్యేక అధికారిగా నియమించిన తహసిల్దార్ జాహిద్ పాషా గ్రామ సభలు నిర్వహించి ప్రస్తుత లోక్ సభ ఎన్నికల దృష్ట్యా పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఆయా గ్రామాలలో ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం పౌరునికి ఇచ్చిన ఒకే ఒక ఆయుధం ఓటు హక్కు అని దానిని అపహాస్యం చేయకుండా సరైన పద్ధతిలో సక్రమంగా 18 సంవత్సరాలు పైబడిన వారు ప్రతి ఒక్కరు తన ఓటు హక్కు వినియోగించుకోవాలని దాని పై అందరికీ అవగాహన కలిగి ఉండాలని ఇది అందరి బాధ్యత అని ఈ గ్రామసభలలో ఆయా గ్రామాలలోని ప్రజలకు వివరిస్తూ ప్రస్తుత సమాజం గూర్చి వివరిస్తూ ప్రస్తుతం గ్రామాలలో నీటి సమస్య గురించి ఇతరత్రా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్ పారిశ్రామికవాడలో ప్రమాదాల బెడద

- అధికారుల నిర్లక్ష్యంతో పారిశ్రామికవాడలో షార్ట్ సర్క్యూట్‌లు
- ఆందోళనకు గురవుతున్న స్థానిక ప్రజలు, కార్మికులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 03/ అక్షరం న్యూస్ : కాటేదాన్ పారిశ్రామిక వాడలో కంపెనీలలో జరుగుతున్న ప్రమాదాలను నివారించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. జాగ్రత్త చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో పరిశ్రమలలో తరచూ ఏదో ఓ చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. చర్యలు తీసుకోవడంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో కంపెనీల యజమానులు సైతం తమకేమి పట్టిందిలే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. కార్మికులు ప్రమాదాల భారీన పడటమో, ప్రమాదాల భారీకి ప్రజలు ప్రమాదాలకు గురి కావడమో జరిగితేనే అధికారులు స్పందిస్తారు. ఇది కాటేదాన్ పారిశ్రామికవాడలో కొనసాగుతున్న తంతు. రాష్ట్రంలోని పారిశ్రామికవాడలలో కాటేదాన్ పారిశ్రామికవాడ ఒకటి. అయితే స్థానికంగా ఇటివల సుమారు 10 రోజుల వ్యవధిలో ప్రమాదాలు తరచూ చోటుచేసుకున్నాయి. దీంతో స్థానికప్రజలు ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చోటుచేసుకుంటుందోనన్న ఆందోళనకు గురవుతున్నారు. స్థానికంగా ఓ బిస్కెట్ కంపెనీ, బెడ్ల కంపెనీ, ఓ మినరల్, రా మెటీరియల్ కంపెనీలో మంటలు చెలరేగి ఆస్తులు ధ్వంసమవుతున్నాయి. ఇప్పటివరకు అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా మునుముందు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు ఎప్పటికప్పుడు పరిశ్రమలపై నిఘా ఉంచాల్సిన సంబంధిత అధికారులు పరిశ్రమల నిర్వాహణను గాలికి వదిలేస్తున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్లో విపరీతంగా పెరిగిన ఎండలతో స్థానికంగా వేడికి అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కాటేదాన్ ఇండస్ట్రీ ప్రాంతంలోనూ ఈ ప్రమాదాలు జరగడం అందరికీ ఆందోళన కలిగిస్తుంది. స్థానికంగా అనేక రకాల వస్తువుల ఉత్పత్తులను చేపడుతారు. ప్రధానంగా ప్లాస్టిక్, బెడ్లు, ఇతర పలు రకాల ఉత్పత్తుల కంపెనీలు ఉన్నాయి. ఇదిలా ఇలాగే కొనసాగితే స్థానికంగా ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలు పాటించని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, కార్మికులు కోరుతున్నారు.

చర్యలు చేపట్టరే..?

స్థానికంగా పరిశ్రమలలో ప్రమాదాలు పెద్ద ఎత్తున జరుగుతున్న స్థానిక అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అసలు అనుమతులు ఉన్నాయా లేక అనుమతులు లేకుండా కంపెనీలను నిర్వహిస్తున్నారా అనే కోణంలో ఎవరూ దర్యాప్తులు, విచారణ వంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో యధావిధిగా ప్రమాదాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. వీటిని ఫైర్ సిబ్బంది పర్యవేక్షించి నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి. కానీ ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదు. ఇప్పటికైనా షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వేసవి దృష్ట్యా జాగ్రత్త చర్యలెక్కడ..?

పారిశ్రామికవాడలో వేసవిని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. కానీ ఇప్పటి వరకు ఆ దిశగా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ప్రమాదాలు ఎక్కడో ఓ చోటు జరుగుతూనే ఉన్నాయి. కానీ అధికారులు మాత్రం వాటిపై స్పందించకుండా చోద్యం చూస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా చల్లా దంపతుల వివాహ వార్షికోత్సవం..



హన్మకొండ జిల్లా /నక్కలగుట్ట /అక్షరం న్యూస్ :పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలోని వారి నివాసంలో గీసుగొండ మండల బి.ఆర్.ఎస్.నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలమాలతో సత్కరించి పెళ్లిరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు, బి.ఆర్.ఎస్.నాయకులు వీరగోని రాజకుమార్,పుండ్ర జైపాల్ రెడ్డి,కార్పొరేటర్లు సుంకరి మనీషా శివకుమార్,గద్దె బాబు,సొసైటీ చైర్మన్లు రడం శ్రీధర్,కొల్లూరు రవీందర్,మండల వీరస్వామి,యూత్ నాయకులు కోట ప్రమోద్,సిరీస్ శ్రీకాంత్,గంగుల నాగరాజు,గొనె నాగరాజు,ఐలోని అభిషేక్,మంద రాజేందర్,చల్లా రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ తో ఎమ్మెల్యేగా గెలిచిన కేటీఆర్..!

**-అనుమానం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**




రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్): సిరిసిల్ల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా కేటీఆర్ ఫోన్ టాపింగ్ తో గెలిచారని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, వైద్య శివప్రసాద్ సిరిసిల్ల పట్టణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడినారని పేపర్లో టీవీలో వార్తలు వచ్చాయని ఆరోపించారు. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ గురించి అనేక కథనాలు వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీస్ ఉన్నతాధికారులు అరెస్ట్ అయ్యారు. వారిచ్చిన వాంగ్మూలంలో గత ప్రభుత్వము ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని తెలపడంతో సిరిసిల్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ తోనే గెలిచాడని అనుమానం వ్యక్తం చేశారు. సిరిసిల్ల ఎస్బిఐ డిఎస్పి ప్రణీత్ రావు సిరిసిల్ల పట్టణం శ్రీనగర్ కాలనీలో వార్ రూమ్ ఏర్పాటు చేసి కేకే మహేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్ ట్యాపింగ్ చేశారని అనుమానం వ్యక్తం చేస్తూ కేకే మహేందర్ రెడ్డి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారని అన్నారు. ఇట్టి విషయమై బిఆర్ఎస్ పార్టీకి చెందిన తోట ఆగయ్య సిరిసిల్లలో ఫోన్ టాపింగ్ జరగలేదని కేటీఆర్ ను కాంగ్రెస్ వాళ్లు బదనం చేస్తున్నారని అనడం సిగ్గుచేటు అని అన్నారు. అధికారం పోయిందని ఫ్రెస్టేషన్లో తోట ఆగయ్య ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.

## ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి : బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 03/ అక్షరం న్యూస్ : ప్రజలు నీటి అవసరాల కోసం తప్పకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. బుధవారం సీ అండ్ డీఎంఏ ఆదేశాల మేరకు కమీషనర్ బీ.శరత్ చంద్ర మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 300 గజాలపైన ఉండే ప్రతి ఒంట్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. లేని వారికి నోటీసులు జారీచేసి వెంటనే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యూఎల్‌బీ లెవల్ లో ఒక టీం, వార్డు లెవల్ లో 5 టీంలు ఏర్పాటు చేసి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో బీ.వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్, జీ.యాదయ్య, డిప్యూటీ ఈఈ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న కారులో మంటలు తప్పిన ప్రాణాపాయం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 03/ అక్షరం న్యూస్ : ప్రమాదవశాత్తు ఆగి ఉన్న కారులో మంటలంటుకున్నాయి. ఈ సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆరంఘర్ వద్ద ఓ కారు ఆగి ఉంది. ఒక్క సారిగా కారులో మంటలు చెలరేగడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మంటలను మంటలను ఆర్పారు. ఈ మేరకే కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శివరాంపల్లిలో అక్రమ కట్టడాలను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 04/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ మున్సిపల్ పరిధి శివరాంపల్లిలోని అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా ఝులుపించారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసుల సహకారంతో కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ఖాదీర్ మాట్లాడుతూ బహుళ అంతస్థుల నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేకుండా సెట్ బ్యాక్‌లు లేకుండా స్థానికులకు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ నిర్మాణాలు చేపట్టిన వారిపై స్థానికులు రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి టౌన్ ప్లాన్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. అందులో భాగంగా బుధవారం అక్రమంగా నిర్మించిన రేలింగ్ పహారీ గోడను జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ జిహెచ్ఎంసి బృందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన...



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం: కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి కూసుమంచి మండలంలో పర్యటిస్తారు. అనంతరం ఖమ్మం రూరల్లో, తర్వాత తిరుమలాయపాలెం, ఖమ్మం నగరం, కొణిజర్ల, కల్లూరు మండలాల్లో పర్యటిస్తారు. ఆయా మండలాల్లో పలు వివాహాలు, శుభకార్యక్రమాలకు హాజరవుతారు. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ప్రభుత్వాలు మారిన అన్నదాతల కష్టాలు మారలే

బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడే రమేష్

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 3(అక్షరం న్యూస్)



రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల పంట నష్టాన్ని ప్రభుత్వ అధికారులచే ఆదరాబాదరగా అంచనా వేయించి ఎకరాకు 10000 రూపాయలు చెల్లిస్తామని బూటకపు మాటలు చెప్పి మాట చేతులు దులుపుకోవడం చేతగాని ప్రభుత్వాల వంతు అవుతుంది బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్ అన్నారు.ఈ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక నిర్ణయాల విధానాన్ని విసుగు చెందిన తరుణంలో కాంగ్రెస్ పార్టీ అమలుకు ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఎన్నో ఇచ్చి అంతకంటే గొప్పగా %దీజీా దీ=ా% ఒక్కటేనని బదనాం చేయడంలో సక్సెస్ సాధించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగానితనాన్ని నిరూపించుకుంటుంది.ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు కళ్ళు తెరిచి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు10వేల రూపాయలు చెల్లించి రెండు లక్షల రుణమాఫీ రైతు వంటి గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం గేట్లు తెరవాలని డిమాండ్ చేస్తున్నాను.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం దేవుడెరుగు కానీ ఎన్నికల కోడ్ అని ఎగవేస్తూ అంగట్లో సరుకువలే గోడమీది పిల్లులను (నాయకులను) కొనుగోలు చేస్తుంది.ఇచ్చిన గ్యారంటీలకు,హామీల అమలుకు గేట్లు తెరవకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఓటును అభ్యర్థించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదనీ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## కరువు కాంగ్రెస్ తెచ్చింది కాదు... కరువు ప్రకృతి విపత్తు


**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**



కరీంనగర్/చిగురుమామిడి/ఏప్రిల్ 03(అక్షరం న్యూస్)

ప్రస్తుతం రాష్ట్రంలో వచ్చిన కరువు, కాంగ్రెస్ తెచ్చిన కరువు కాదని... అది ప్రకృతి ద్వారా ఏర్పడిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల మండల కేంద్రంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మీడియాతో మాట్లాడు తు... ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగానే ప్రకృతి ద్వారా ఏర్పడ్డ కరువును రాష్ట్ర ప్రభుత్వం వల్ల ఏర్పడిందని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గత వాన కాలంలో సరైన వర్షాలు పడకపోవడం వల్ల నీటి కరువు ఏర్పడిందని, అయినప్పటికీ కరువు నివారించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఐదు సంవత్సరాలు పార్లమెంట్ నియోజకవర్గంలో ఏనాడూ సమస్యలు పట్టించుకోకుండా నేడు రైతుల దీక్ష అంటూ రాజకీయ నాటకానికి తెరలేపారని. గతంలో రాముడు, అక్షింతల పేరుమీద లబ్ధి పొందాలని చూసారని నేడు రైతుల పేరుమీద రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తమ ప్రభుత్వం కేంద్రంతో కలిసి రావడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రైతులకు మేలు చేయకుండా తప్పుదోవ పట్టించే ఆరు గ్యారంటీల మీద మాట్లాడడం విడ్డూరమన్నారు.తమ ప్రభుత్వాన్ని దమ్ముంటే టచ్ చేయాలని సవాల్ విసిరారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడ్డ ప్రభుత్వాన్ని ఎవరు ముట్టుకోలేరని హెచ్చరించారు. అయినా బిజెపి కేంద్ర ప్రభుత్వానికి ప్రభుత్వాలను కూలగొట్టే అలవాటు ఉందని దేశంలో అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొట్టిన చరిత్ర బిజెపితోనే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కరువును తమ ప్రభుత్వం మీద నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారని, తాము కూడా కరువు కారణం బిఆర్ఎస్ ప్రభుత్వం కార అంటున్నామని తెలిపారు. నేటి కరువు నూటికి నూరు శాతం ప్రకృతి విపత్తేనని..రైతాంగానికి మేలు చేయడానికి ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేయాలే తప్ప ఇలా రైతులను తప్పుదోవ పట్టించడం పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గీకురు రవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, చిట్టిమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మాచమల రమణయ్య, పూదరి వేణు, స్వప్న, చింతపూల నరేందర్, బండోజు రాజేందర్, పుల్లూరి రాజు, బొడిగే పరిశ్రమలు, అందే సురేష్, ఏంద్రా అనిల్, బుర్ర లక్ష్మణ్, మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ స్ఫూర్తిదాయకుడు : ఏర్వ కుమార స్వామి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 04/ అక్షరం న్యూస్ : కులమతాలకు అతీతంగా శివాజీ అందరినీ ఆదరించేవాడని, ఒక క్రమశిక్షణతో పలు రాజ్యాలను జయించి అందరికీ ఆదర్శంగా నిలిచిన మహానీయుడని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి తెలిపారు. ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో బృందావన్ కాలనీలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డిలు మాట్లాడుతూ భారత మరాఠ సామ్రాజ్యాన్ని నిర్మించిన మహానీయునీ 50 సంవత్సరాల జీవిత కాలం దేశ ప్రజలకు స్ఫూర్తి దాయాకమని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకై యువత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాబు, రాజు, యూత్ క్లబ్ సభ్యులు సిద్దిరాల జగదీష్, శేఖర్, దొంత తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి ఇంట్లో తేనీటి విందుకు హాజరైన మంత్రి పొన్నం



కరీంనగర్/చిగురుమామిడి/ఏప్రిల్ 03(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం రోజున రాష్ట్ర రవాణా బిసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాక్ చేశారు. చిగురుమామిడి మండల కేంద్రం అంతా కలియతిరిగారు. పలు వార్డులో సమస్యలతో పాటు ప్రజల నుంచి పలు విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార మార్గం చేశారు. అనంతరం డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత ఇంట్లో తేనీటి విందుకు హాజరయ్యారు. మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి తొలిసారిగా ఇంటికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను దాసరి కుటుంబం శాలువాతో సత్కరించారు. ఈ తేనీటి విందులో మండల పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పోలు స్వప్న, పూదరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## గొల్లపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో జిల్లా పాలనధికారి పమేలా సత్పతి ఆదేశాలనుసారం నుస్తులాపూర్ సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ సిబ్బంది మాట్లాడుతూ.....రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. ఏ గ్రేడ్ వడ్లకు రూ.2203 బి గ్రేడ్ వడ్లకు రూ.2183 మద్దతు ధర నిర్దేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం ఇంచార్జి గడ్డం మహేందర్ రైతులు పింగిలి కృష్ణా రెడ్డి,మామిడి విద్యాసాగర్, వేల్పుల మధు, సాయిల్ల మల్లవ్వ ,వెన్నం సుధాకర్ రెడ్డి,మల్లెతుల తిరుపతి, తాళ్లపల్లి సంతోష్, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, రేషవేణి మల్లయ్య, మల్లెతుల రాజయ్య, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మరాఠా యోధుడు చత్రపతి మహారాజ్ వర్ధంతి వేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ : 3

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు బుధవారం మండలగూడెంలో బూత్ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా అధ్యక్షులు పొన్నాల ఆంజనేయులు , పరిశె శ్రీకాంత్ అధ్యక్షతన శివాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్,జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్,యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ఉపేందర్,మండల అధ్యక్షులు బోల్ల రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు బోల్ల అఖిల్,అనిల్,రజినీకాంత్,నవీన్,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలం పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కార్యక్రమం

వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:-

వెల్గటూర్ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ఎండాకాల ంలో పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత ్తలు మరియు పిల్లలకు అన్న ప్రస్థాన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండాకాలంలో పిల్లలను ఎలా చూసుకోవాలో తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మల్లేశ్వరి ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సి హెచ్ ఓ జగన్నాథం, ఏఎన్ఎం జయప్రద, ఆశ వర్కర్లు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య. చత్రపతి శివాజీకి కొవ్వొత్తులతో నివాళులు



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 03(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ వద్ద సాయుధ పోరాట యోధుడు దొడ్డ కొమురయ్య జయంతి మరియు చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు %ఆ%కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక దొడ్డి కొమురయ్య అని అన్నారు...మరియు భారత దేశం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే యోధుడు శివాజీ అని తల్లి భారతావని విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప దేశ భక్తుడు , హిందూ సామ్రాజ్యా స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని అన్నారు... వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఆ మహనీయుల ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు...

వారిని తలచుకుంటూ గ్రామ ప్రజలతో కలిసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళు లర్పించారు...ఈ కార్యక్రమంలో దొడ్డ శంకర్ , సతురి రాజేశం ,మద్దెల గట్టు యాదవ్ , కసారపు శ్రీనివాస్ , సామ మోహన్ కుమార్ , శివరామకృష్ణ , గడ్డం బన్నీ , ఈద కిషోర్ గంట శ్రీనివాస్ , ఓదెలు , మేకల కారక మోహన్ రెడ్డి , వేరముష్టి స్వప్న తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్ బి. యాకన్నా



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 03

(అక్షరం న్యూస్) ఎండలు తీవ్రతరం ఐదున్న తరుణంలో మండలానికి వచ్చే ప్రజల కోసం దాహం తీర్చేందుకు రెవెన్యూ కార్యాలయం ముందు చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా మీ అక్క మాట్లాడుతూ ఎండలు తీవ్రతరం అవుతున్న తరుణంలో తాసిల్దార్ కార్యాలయానికి వివిధ పనుల మీద వచ్చే ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా ఉండాలని చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి రాజేందర్ జూనియర్ రికార్డు అసిస్టెంట్ అనిల్ కుమార్ రాగిటి రవీందర్ రెడ్డి అగ్గి రెడ్డి అనిల్ డాక్టర్ ఇసనపల్లి వెంకటేశ్వర్లు సిస్టం ఆపరేటర్ కృష్ణ తో పాటు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రోహింగ్యాలకు అడ్డాగా తెలంగాణ

- మైనార్టీల కోసం ఉత్తమ్ వ్యాఖ్యలు
- మండిపడ్డ నిజామాబాద్ ఎంపి అర్వింద్

నిజామాబాద్,ఏప్రిల్3((అక్షరం న్యూస్)

రోహింగ్యాలకు తెలంగాణను అడ్డాగా మార్చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుకుంటున్నారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. కేంద్రం అమలు చేసిన సీఏఏ, ఎన్ఆర్సీ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని ఉత్తమ్ అధికారికంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. కేవలం మైనార్టీ ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉత్తమ్ వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు రాజ్యాంగాన్ని అవమానించేలా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. బుధవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...తెలంగాణలో ఆర్టికల్ 786 తీసుకువచ్చే యోచనలో ఉన్నారా అని ప్రశ్నించారు. మంత్రి పదవిలో ఉండి ఉత్తమ్ ఈ తరహా వ్యాఖ్యలు ఎలా చేస్తారని నిలదీశారు. సత్వరమే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో బోధన్‌ను దొంగ పాస్‌పోర్టులకు అడ్డాగా మాజీ సీఎం కేసీఆర్ మార్చారని విరుచుకుపడ్డారు. ఉత్తమ్ గడ్డం పెంచినంత మాత్రాన సెక్యులరిజం కాదని.. అసలైన సెక్యులర్ పార్టీ బీజేపీ మాత్రమేనని ఎంపీ అర్వింద్ అన్నారు.

## ఎన్నికల కోడ్‌తో ఆగిన పథకాలు

- ఎన్నికలయ్యాక ఇందిరమ్మ ఇళ్లు అందచేత
- పినపాక సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి బలరామ్

భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్3(((అక్షరం న్యూస్) లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అందువల్ల కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు కొంత సమయం పడుతుందని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. ఎన్నికల కోడ్ అయిపోగానే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని బలరాం నాయక్ అన్నారు. బుధవారం నాడు మణుగూరులో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన కాంగ్రెస్ కార్యకర్తలకు పార్లమెంట్ ఎన్నికలపై దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల్లో ఐదు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల అధికారంలో ఉన్న నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. పులుసుబొంత ప్రాజెక్ట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు.

## హుండీలో చేయిపెట్టి దొరికి పోయాడు

### దొంగతనం చేస్తూ పట్టుబడ్డ దొంగ ఉద్యోగి

కామారెడ్డి,ఏప్రిల్3(అక్షరం న్యూస్)

పనిచేస్తున్న గుడిలోనే దొంగతనం చేయాలనుకున్న వ్యక్తి. దురదృష్టవశాత్తు దొరికిపోయాడు. దొంగతనం చేస్తుండగా హుండీలో చెయ్యి ఇరుక్కుపోవడంతో దొరికిపోయాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలో జరిగింది. మండలంలోని రామేశ్వరపల్లిలో ఉన్న మాసుపల్లి పోచమ్మ ఆలయంలో సురేశ్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. అతను హుండీలో ఉన్న డబ్బును ఎత్తుకెళ్లాలని దురాలోచన చేశాడు. మంగళవారం రాత్రి ఆలయంలోకి ప్రవేశించాడు. హుండీ పైభాగాన్ని ధ్వంసం చేసి అందులోనుంచి డబ్బును బయటకు తీయడానికి ప్రయత్నించాడు. అయితే చెయ్యి అందులో ఇరుక్కుపోవడంతో తీయడానికి శ్రమించాడు. ఎంతకూ అది బయటకు రాకపోవడంతో అలాగే ఉండిపోయాడు. ఉదయం అతడిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కట్టర్ సహాయంతో హుండీని కత్తిరించి చెయ్యిని బయటకు తీశారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నారు.

## పెండింగ్ పాలబిల్లులు చెల్లించాలి

### కోటగిరిలో రైతుల రాస్తారోకో

నిజామాబాద్,ఏప్రిల్3(అక్షరం న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం సాలబిల్లులు చెల్లించడం లేదంటూ నిరసన వ్యక్తమవు తున్నది. గత మూడు నెలల నుంచి పాడి రైతులకు విజయ డెయిరీ బిల్లులు చెల్లించడం లేదంటూ నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండల కేంద్రంలో బోధన్ -బాన్సువాడ రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుబంధంగా నడుస్తున్న విజయ డెయిరీ గతంలో ఎప్పుడు బిల్లులు చెల్లింపు విషయంలో ఇంత జాప్యం జరగలేదన్నారు. సకాలంలో డబ్బులు అందాయని రైతులు గుర్తు చేశారు. నెలనెలా డబ్బులు చెల్లించకపోవడంతో ఈఎంఐలు కట్టుకోవడానికి పాడి బర్ల పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. బిల్లులు చెల్లించేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల ఆందోళనతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## 108 వాహనంలో గర్భిణి డెలివరీ

### సాయం చేసిన సిబ్బంది..తల్లీబిడ్డా క్షేమం

పెద్దపల్లి,ఏప్రిల్3(అక్షరం న్యూస్) గర్భిణిని దవాఖానకు తరలిస్తుండగా 108 వాహనంలోనే ప్రసవించింది. 108 సిబ్బంది ఆమెకు ప్రసవంచేసి..తల్లి, బిడ్డను కాపాడారు. ఈ సంఘటన పెద్దపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. ధర్మారం మండలం శాయంపేట గ్రామానికి చెందిన మైస సోనియా(24) పురిటి నొప్పులతో బాధపడుతూ రాత్రి 9గంటలకు మేడారం ప్రభుత్వ దవాఖానలో చేరింది. అక్కడ డెలివరీ కాకపోవడంతో తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. మేడారం నుంచి పెద్దపల్లి జిల్లా మాతా శిశు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో అంబులెన్స్‌లో నొప్పులు అధికమయ్యాయి. వెంటనే 108 సిబ్బంది ఈఆర్సీపీ డాక్టర్ సూచన మేరకు అంబులెన్స్‌లోనే డెలివరీ చేశారు. సోనియా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. వీరిని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు దవాఖానకు తరలించారు. తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. కాగా, 108 సిబ్బందికి సోనియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రేన్ వైర్ తెగిపడి వ్యక్తి మృతి

మహబూబాబాద్,ఏప్రిల్3(అక్షరం న్యూస్)

మహబూబాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. క్రేన్ వైర్ తెగి పూడిక మట్టి మీదపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన నర్సింహులపేట మండలం నరసింహపురం బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని పత్ని తండాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తండాలోని ఓ వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా క్రేన్ వైరు తాడు తెగి పూడిక మట్టి మీద గుగులోతు రవి (40 ) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. రవి మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ నేతలకు కెటిఆర్ నోటీసులు

హైదరాబాద్,ఏప్రిల్3(అక్షరం న్యూస్)

ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖతోపాటు మరో ఇద్దరు కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువునష్టం దావా వేశారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ప్రకటనలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని, లేకుంటే న్యాయపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖతోపాటు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డికి కేటీఆర్ నోటీసులు పంపించారు.

## మోడీ హయాంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం

### బిఆర్ఎస్ హయాంలోనే కరువు కాలం మొదలు

### బిఆర్ఎస్‌కు ఒక్కసీటూ రాదన్న మంత్రి ఉత్తమ్

సూర్యాపేట,ఏప్రిల్3((అక్షరం న్యూస్)

ప్రధాని మోదీ హయాంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని..మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. 75 ఏళ్ళ స్వాతంత్య్రం అనంతరం ఇలా జరగడం ఇదే ప్రథమమని అన్నారు. మరోసారి మోదీ అధికారంలోకి వస్తే దేశం ఇంకా ప్రమాదంలో పడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎంలను జైలుకు పంపుతున్నారని, ప్రతిపక్షాలను దర్యాప్తు సంస్థలతో ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అకౌంట్స్ ఫ్రీజ్ చేసి ఎన్నికల ప్రచార ప్రక్రియకు ఇబ్బంది కలిగిస్తున్నారన్నారు. ఇకపోతే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీలోనే లేదని... వాళ్లకు సున్నా సీట్లంటూ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ మిగలదన్నారు. వారు ఎంతగా అవినీతికి పాల్పడ్డారో నిత్యం చూస్తూనే ఉన్నామని అన్నారు. 13 -14 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికికి ప్రమాదం వచ్చిందని గుర్తించిన నేతలు కావాలనే కాంగ్రెస్‌పై అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్దతు ధరకు కొనుగోలు చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 24 గంటలు సప్లై , డిమాండ్ పెరిగినా విద్యుత్ కోతలు ఉండవన్నారు. కరువు బీఆర్ఎస్ హయాంలోనే మొదలైందన్నారు. జలాశయాల్లో నీళ్లు లేవని 2 జూలై 2023 నే గుర్తించారని.. పదేళ్ళలో మీరు చేయనివి తాము 100 రోజుల్లో చేశామన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై ఫోన్ టాపింగ్ అస్త్రం ఉపయోగించారని విమర్శించారు. ఫోన్ టాప్పింగ్ కి పాల్పడి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## తొలుత సమంతను వద్దనుకున్నా

### రంగస్థలంపై దర్శకుడు సుకుమార్



హైదరాబాద్,ఏప్రిల్3అక్షరం న్యూస్)
రామ్ చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రంగస్థలం' టాలీవుడ్ రికార్డులను ఈ సినిమా తిరగరాసింది. చిట్టిబాబుగా రామ్ చరణ్, రామలక్ష్మిగా సమంత ఇద్దరూ వారి పాత్రల్లో ఒదిగిపోయి ప్రేక్షకులకు వినోదాన్ని పంచారు. అయితే, ఈ చిత్రంలో మొదట సమంతను వద్దనుకున్నారట సుకుమార్. ఎందుకు వద్దనుకున్నారో అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అలాగే ఆ చిత్రానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను కూడా పంచుకున్నారు. రంగస్థలం'లో చరణ్ అద్భుతంగా నటించాడు. ఆ పాత్రలో అతడిని తప్ప మరొకరిని ఊహించుకోలేం. ఈ విషయం తనతోనూ చాలాసార్లు చెప్పాను. మొదట ఈ చిత్రంలో సమంతను తీసుకోవాలనుకోలేదు. కొత్త అమ్మాయి అయితే బాగుంటుందనుకున్నా. సినిమాలో హీరో, హీరోయిన్ ఇద్దరూ పెద్ద స్టార్స్ అయితే నేను సెట్‌లో మేనేజ్ చేయలేనేమో అనిపించింది. అందుకే రామ్ చరణ్ ఒక్కరు చాలు హీరోయిన్‌గా కొత్త అమ్మాయిని తీసుకుందాం అనుకున్నా. కానీ, సినిమా స్క్రిప్ట్ ప్రకారం మంచి ఆర్టిస్టు, తెలుగు వచ్చిన హీరోయిన్ కావాలి. సమంత అయితే పల్లెటూరి అమ్మాయి పాత్రకు సరిపోతుందని ఆమెను ఎంపిక చేశాను. షూటింగ్ సమయంలో ఆమె నటన చూసి ఆశ్చర్యపోయాను. ప్రతీ సన్నివేశంలో ఆమె పలికించిన హావభావాలు అద్భుతం. అంత బాగా చేసింది.

'ఆ ఆడియో విడుదల కార్యక్రమంలోనూ నేను ఒక్కటే చెప్పా.. నేను సినిమాలు తీసినంతకాలం సమంతను తీసుకుంటూనే ఉంటానన్నా. 30 ఏళ్లు వస్తే ఆ వయసుకు తగ్గపాత్ర.. 40 వస్తే ఆ ఏజ్‌కు సరిపోయే పాత్ర.. ఇలా ఆమెకు ఎప్పుడూ అవకాశమివ్వాలని అనుకున్నాను. ఈ చిత్రంలో లిప్‌లాక్ సీన్ కూడా కథకు అవసరం కాబట్టే పెట్టాం. సినిమాను కళాత్మక దృష్టితో చూడాలి. మరోలా చూడడం పద్ధతి కాదు. సందర్భం వచ్చినప్పుడు ఒక అమ్మాయి.. అబ్బాయి చేయిపట్టుకోవడం ఎంత ముఖ్యమో.. ముద్దు పెట్టుకోవడం కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. 2018 మార్చి 30న 'రంగస్థలం' విడుదలైంది. ఇందులో నటించిన అందరికీ మైలురాయిగా నిలిచింది.

## 200 కోట్లు వసూలు చేసి చూపిస్తా

### ఫ్యామిలీ స్టార్ విజయ్ దేవరకొండ




హైదరాబాద్,ఏప్రిల్3 అక్షరం న్యూస్)
రెండు వందల కోట్ల రూపాయల కలెక్షన్ సినిమా చేస్తానని చెప్పడం తప్పు కాదు. అలా చెప్పి కొట్టకపోవడం తప్పు. కానీ ఎవరు ఎన్ని అనుకున్నా... రెండు వందల కోట్ల రూపాయల వసూళ్ల సినిమా చేస్తా. ఇది బలుపు, అహంకారం అనుకున్నా సరే.. అని అన్నారు స్టార్ హీరో విజయ్ దేవరకొండ . ఆయన హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా.. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, టాలెంటెడ్ డైరెక్టర్ పరశురామ్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'ఫ్యామిలీ స్టార్' 5న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోన్న ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండతో త్వరలో భారీ పాన్ ఇండియా మూవీ.. దిల్ రాజు ప్లాన్ మామలుగా లేదుగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ. 'ఆరేళ్ల కిందట నా కెరీర్‌లో బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్ 'గీత గోవిందం' ఇదే డైరెక్టర్‌తో చేశాను. ఆ రోజులు వేరు. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చి వరుసగా సూపర్ హిట్స్ ఇస్తున్నాడని నా గురించి మాట్లాడుకున్నారు.

## వధువు కోసం గాలింపు

హైదరాబాద్,ఏప్రిల్3 అక్షరం న్యూస్)
ప్రముఖ కవి, సినీ గేయ రచయిత జయంకొండన్ త్వరలోనే ఓ ఇంటివాడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకోసం ఆయన తనకు అనుకూలమైన వధువు కోసం గాలిస్తున్నారు. జయంకొండన్‌కు అనుకూలమైన యువతి కోసం అన్వేషించే పనుల్లో నటుడు గంజాకరుప్పు కూడా నిమగ్నమైవున్నారు. తనకు తెలిసినవారి ద్వారా వధువు వివరాలను సేకరిస్తున్నారు. కేకేనగర్‌లో కవిఙ్ఞర్ కిచన్ పేరుతో జయంకొండన్ రెస్టారెంట్ నడుపుతున్నారు. ఈ రెస్టారెంట్‌కు రెగ్యులర్ కస్టమర్లు హీరో విజయ్ ఆంటోని, నటులు పార్తిబన్, గంజాకరుప్పు, అప్పుకుట్టి, మనీష్ కాంత్, బరోటా సూరి, కాళి వెంకట్ ఉన్నారు. వీరంతా కలిసి జయంకొండన్ ఓ ఇంటివాడిని చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా, వధువును చూసే బాధ్యతను గంజాకరుప్పు స్వీకరించారు. మంచి వధువు తారసపడితే ఆమె జయంకొండన్ వివాహం చేయించేందుకు వారంతా సిద్ధంగా ఉన్నారు.

## అల్లు అయాన్‌కు బర్త్‌డే శుభాకాంక్షల వెల్లువ



హైదరాబాద్ ,ఏప్రిల్3అక్షరం న్యూస్)
టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కొడుకు అల్లు అయాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బన్నీ కొడుకుగా కాకుండా చిన్నతనంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకు న్నాడు. అల్లు అయాన్ పుట్టిన రోజు సందర్భంగా అయాన్‌కు సినీ ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా

అల్లు అర్జున్ కూడా తన కొడుకు పుట్టినరోజు సందర్భంగా ఎక్స్ వేదికగా స్పెషల్ బర్త్ డే విషెస్ తెలిపాడు. 'నా చిన్ని బాబు.. నా ప్రాణం అల్లు అయాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు' అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ఆమె మాటలు నాకు వెయ్యేనుగుల బలం

### సావిత్రిపై పుస్తకావిష్కరణలో చిరంజీవి



హైదరాబాద్,ఏప్రిల్3అక్షరం న్యూస్)
భవిష్యత్తులో మంచి నటుడివి అవుతావు' అని మెచ్చుకున్న నటి సావిత్రి మాట నాకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని అగ్రనటుడు చిరంజీవి అన్నారు. మహానటి సావిత్రి సినీ ప్రస్థానంపై సంజయ్ కిషోర్ రచించిన పుస్తకం 'సావిత్రి క్లాసిక్స్' అగ్ర కథానాయకుడు చిరంజీవి మంగళవారం సాయంత్రం దీనిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సావిత్రమ్మ గురించి నాకు తెలిసింది చాలా తక్కువ. ఆమెతో మంచి అనుబంధం ఉన్నందుకు గర్వపడుతున్నాను. 'పునాదిరాళ్లు'లో నాకు అవకాశం కాకతాళీయంగా వచ్చింది. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు పూర్తి కాకుండానే నటించా. ఆ సినిమా కోసం రాజమండ్రి వెళ్తున్నప్పుడు.. నువ్వు సావిత్రమ్మ సినిమాలో నటిస్తున్నావని చెప్పడంతో సంతోషపడ్డాను. చిత్రీకరణకు ముందు ఆమెను చూశాను. ఓసారి నేను డ్యాన్స్ చేస్తూ కిందపడ్డా. అయినా సరే ఆపలేదు. అది చూసిన ఆమె.. కొన్నేళ్ల తర్వాత 'ప్రేమ తరంగాలు' కోసం పనిచేశాం. ఆమె నాకు తల్లిగా నటించారు. ఆ తర్వాత ఆమెతో నటించే అవకాశం రాలేదు. కళ్లతోనే హావభావాలు పలికించే గొప్ప నటి. ప్రపంచంలో ఆమెలా మరెవ్వరూ చేయలేరు. మా నాన్న అభిమాన నటి. అనుక్షణం ఆమెను ఆరాధిస్తుంటా'అని చిరంజీవి అన్నారు. అనంతరం సావిత్రి కుమార్తె చాముండేశ్వరి మాట్లాడుతూ.. 'చిరంజీవి నాకు అన్నలాంటి వ్యక్తి. అమ్మకు ఒక పెద్ద కొడుకు ఉంటే ఏం చేస్తారో ఈరోజు ఆయన అదే చేశారు. పుస్తకావిష్కరణ నిమిత్తం కొన్ని రోజుల క్రితం ఇంటికి వెళ్లి ఆయన్ని కలిశా. ఆయన ఇంట్లోనే పుస్తకం విడుదల చేద్దామని చెప్పా. కానీ, ఆయన మాత్రం ఫంక్షన్ చేయాలని ఎ÷-లాన్ చేశారు. ఇంతమంది సమక్షంలో దీనిని విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉంది' అని చెప్పారు. ఇదే కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ పాల్గొన్నారు. సురేఖ అడిగిన పలు ప్రశ్నలకు చాముండేశ్వరి సమాధానమిచ్చారు. అమ్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఇప్పటికే పలు చిత్రాలు, పుస్తకాలు వచ్చాయి. 'మహానటి' గొప్ప విజయాన్ని అందుకుంది. నేటితరం యువత కూడా అమ్మ గురించి గొప్పగా చెబుతున్నారంటే ఆ సినిమా వల్లే సాధ్యమైంది. అమ్మ బాల్యం, సినిమా కెరీర్, సేవలు, మరణం ఇలా అన్నీ చూపించారు. ఆమె ఫిల్మోగ్రఫీపై ఒక పుస్తకం ఉండాలని భావించా. అలా వచ్చిందే ఈ పుస్తకం. ఇందులో కేవలం ఆమె యాక్టింగ్‌కు సంబంధించిన విషయాలు మాత్రమే ఉంటాయని అన్నారు.

## గీతాంజలి మళ్లీ వచ్చింది..ట్రైలర్ విడుదల




హైదరాబాద్,ఏప్రిల్3అక్షరం న్యూస్)
తెలుగు హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది . 2014లో కామెడీ అండ్ హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు.. ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా మూవీ నుంచి మేకర్స్

ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ గమనిస్తే.. మొదటి పార్ట్‌లో లాగానే ఈ సినిమాలో కూడా శ్రీనివాస్ రెడ్డి దర్శకుడిగా నటిస్తుండగా.. హారర్ సినిమా తీద్దామని అంజలి, తన టీమ్‌తో కలిసి ఒక పాడుబడిన భవంతిలోకి వెళతారు. అయితే ఆ భవంతీలో షూటింగ్ జరుగుతుండగా.. వారికి దెయ్యాలు ఉన్నట్లు అనుకొని సంఘటనలు ఎదురవుతుంటాయి. అయితే ఆ ఇంట్లో ఉన్న మూడు దెయ్యాలు ఎక్కడివి.. వారికి ఏం జరిగింది. ఈ క్రమంలోనే అంజలి అండ్ టీమ్ ఏం చేసింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. కామెడీ అండ్ హారర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, సత్య, షకలక శంకర్, అలీ, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇతర నటీనటులు కీ రోల్స్ పోషిస్తున్నారు. ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఎన్టీఆర్‌ను కలుసుకున్న విశ్వక్ సేన్



హైదరాబాద్,ఏప్రిల్3అక్షరం న్యూస్)
స్టార్ నటుడు ఎన్టీఆర్‌కు యువ హీరో మాస్‌కా దాస్ విశ్వక్ సేన్ అభిమాని అన్న విషయం తెలిసిందే. తారక్‌కు చిన్నప్పటినుంచే వీరాభిమాని అయిన విశ్వక్ సేన్.. తన సినిమాలతో మాస్ లో మంచి ఇమేజ్ ని సంపాదించుకుంటూ ముందుకు వెళ్తూనే, నందమూరి ఫ్యామిలీ ఆడియన్స్ అభిమానాన్ని కూడా అందుకుంటున్నారు. అయితే తాజాగా ఈ నటుడు ఎన్టీఆర్‌ను కలుసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలను విశ్వక్ సేన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. ఈ ఫొటోకు 'లవ్ యూ తారక్ అన్న' అంటూ రాసుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

ఇక సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం కొరటల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్నాడు. రెండు భాగాలుగా తెరకుక్కుతున్న ఈ చిత్రంనుంచి మొదటి పార్ట్ దసరా కానుకగా 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. మరోవైపు విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే సినిమాలో నటిస్తుండగా ఈ చిత్రం ఏప్రిల్ 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# 2019 ప్రపంచకప్ ఫైనల్‌లో తప్పిదం చేశాం

హైదరాబాద్,ఏప్రిల్3అక్షరం న్యూస్)
ఐసీసీ ఎలైట్ ప్యానెల్ మాజీ అంపైర్ మరియస్ ఎరాస్మస్ 2019 ప్రపంచకప్ ఫైనల్‌లో తాము ఘోర తప్పిదం చేసినట్లు ఐసీసీ ఎలైట్ ప్యానెల్ మాజీ అంపైర్ మరియస్ ఎరాస్మస్ తెలిపారు. తమ తప్పిదం వల్లనే ఫైనల్ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసిందని, అసలు ఇంగ్లండ్ కప్ గెలిచేదే కాదన్నారు. 5 పరుగులకు బదులుగా.. 6 పరుగులు ఇవ్వడంతో మ్యాచ్ టైగా ముగిసిందని ఎరాస్మస్ చెప్పారు. ఫైనల్‌లో భారీ తప్పిదం చేశామని సహచర అంపైర్ కుమార్ ధర్మసేన తనతో మరుసటి చెప్పారని ఎరాస్మస్ వివరించారు. లార్డ్స్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్ బౌండరీల కౌంట్ ఆధారంగా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ముందుగా మ్యాచ్, ఆపై సూపర్ ఓవర్ కూడా టై అవడంతో.. ఐసీసీ నిబంధనల ప్రకారం బౌండరీల కౌంట్ ఎక్కువగా ఉన్న ఇంగ్లండ్ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ 241 రన్స్ చేయగా.. ఇంగ్లండ్ కూడా 241 పరుగులే చేసింది. మ్యాచ్ టై అవ్వడంతో.. ఫలితం కోసం సూపర్‌ఓవర్‌ను నిర్వహించారు. సూపర్‌ఓవర్‌లో ముందుగా ఇంగ్లండ్ 15 రన్స్ చేయగా.. ఆపై కివీస్ కూడా 15 పరుగులే చేసింది. ఇంగ్లండ్ విజయానికి 50వ ఓవర్లోని చివరి మూడు బంతులకు 9 పరుగులు అవసరం అయ్యాయి. ట్రెంట్ బౌల్ట్ వేసిన నాలుగో బంతిని బెన్ స్టోక్స్ డీప్ మిడ్ వికెట్ మీదుగా షాట్ ఆడగా.. మార్టిన్ గప్తిల్ బంతిని అందుకొని త్రో విసిరాడు. స్టోక్స్, అదిల్ రషీద్ రెండో పరుగుకు ప్రయత్నించారు. అయితే గప్తిల్ వేసిన త్రో స్టోక్స్ బ్యాటుకు తగిలి బౌండరీకి వెళ్లింది. దీంతో అంపైర్లు ఓవర్ త్రో ద్వారా వచ్చిన నాలుగు, బ్యాటర్లు తీసిన రెండు పరుగులను కలిపి మొత్తంగా ఆరు రన్స్‌ను ఇచ్చారు. చివరి రెండు బంతులకు ఇంగ్లండ్ 2 పరుగులే చేసి స్కోరును సమం చేసింది. ఆ తర్వాత సూపర్ ఓవర్ టై అయింది. ఐసీసీ రూల్స్ ప్రకారం.. ఓవర్ త్రో ద్వారా వచ్చిన పరుగులతో పాటు బ్యాటర్లు తీసిన రన్స్‌ను కూడా బ్యాటింగ్ జట్టుకు ఇస్తారు. అదే సమయంలో ఫీల్డర్ త్రో విసిరే సమయానికి.. పరుగు కోసం ఇద్దరు బ్యాటర్లు క్రీజు దాటినా పరుగు ఇస్తారు. ఈ నిబంధన ప్రకారం.. ఇంగ్లండ్‌కు 5 పరుగులే రావాలి. ఎందుకంటే మార్టిన్ గప్తిల్ త్రో విసిరే సమయానికి బెన్ స్టోక్స్, ఆదిల్ రషీద్ క్రీజును దాటలేదు. ఇది గమనించని ఫీల్డ్ అంపైర్లు ఐదుకు బదులుగా ఆరు పరుగులు ఇచ్చారు. అలా ఇవ్వకుంటే మ్యాచ్ టై కాకపోయేది, న్యూజిలాండ్ గెలిచేది.'ఫైనల్ మ్యాచ్ మరుసటి రోజు ఉదయం హోటల్ గదుల నుంచి కుమార ధర్మసేన, నేను ఒకే సమయంలో బయటకి వచ్చాం. మనం పెద్ద తప్పు చేశామని మీరు గమనించారా? అని ధర్మసేన నన్ను అడిగాడు. అప్పుడే ఆ విషయం నాకు తెలిసింది.

## సూపర్ మ్యాన్ సూట్‌లో ఇషాన్ కిషన్

హైదరాబాద్,ఏప్రిల్3అక్షరం న్యూస్)
ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ ప్రదర్శన నిరాశపరిచింది. కెప్టెన్ హార్దిక్ పాండ్యా సారథ్యంలో ముంబై ఇండియన్స్ జట్టు వరుసగా మూడు మ్యాచుల్లో ఓడిపోయింది. దీంతో ముంబై ఇండియన్స్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతలో, ముంబై ఇండియన్స్ వికెట్ కీపర్ అండ్ స్టార్ బ్యాటర్, ఇషాన్ కిషన్ విచిత్రమైన అవతార్‌లో దర్శనమిచ్చాడు. సూపర్‌మ్యాన్ సూట్ తో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇషాన్ కిషన్ ఇదే డ్రెస్ ధరించి విమానాశ్రయానికి కూడా వెళ్లాడు. అక్కడ అతని డ్రెస్ కోడ్ చూసి అభిమానులు కూడా అయోమయంలో పడ్డారు. అయితే దీని వెనుక కారణం వింటే నవ్వు రాక మానదు. ఇషాన్ కిషన్‌కి ఇలాంటి డ్రెస్ కోడ్ ఇవ్వడానికి గల కారణాన్ని ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా తెలిపింది. జట్టు సమావేశాలకు ఆలస్యంగా వచ్చేవారి కోసం ముంబై ఇండియన్స్ ఇలాంటి పనిష్మెంట్ ఇస్తోందట. అందుకే ఇషాన్ కిషన్ కు సూపర్ మ్యాన్ సూట్ ఇచ్చారట. దీనికి సంబంధించిన సమాచారాన్ని ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ట్విట్టర్‌లో తెలియజేసింది. ఇషాన్ కిషన్ మాత్రమే కాదు, జట్టులోని మరో ముగ్గురు ఆటగాళ్లకు కూడా ఇదే రకమైన శిక్ష పడింది. స్పిన్నర్లు కుమార్ కార్తికేయ, షామ్స్ ములానీ, శ్రీలంక ఫాస్ట్ బౌలర్ నువాన్ తుషారాలకు కూడా ఇదే డ్రెస్ కోడ్ విధించింది ముంబై ఫ్రాంచైజీ. నలుగురూ సూపర్ మ్యాన్ వేషం వేసుకుని హోటల్ రూమ్ నుంచి బయటకు వచ్చారు. కాగా, ఇషాన్ కిషన్ గత మూడు మ్యాచ్‌ల్లో ఫామ్‌లో లేడు. మూడు మ్యాచ్‌ల్లో 50 పరుగులు మాత్రమే చేశాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఖాతా కూడా తెరవలేకపోయాడు. మరోవైపు, నేహాల్ వదేరా కూడా బ్యాటింగ్ సమావేశానికి ఆలస్యంగా వచ్చారు. కాబట్టి అతనికి ప్యాడ్స్ కట్టుకుని విమానాశ్రయం చుట్టూ తిరిగే శిక్ష విధించారు.

### ముంబై ఇండియన్స్ జట్టు:

రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, షమ్స్ ములానీ, గెరాల్డ్ కోయెట్జీ, పీయూష్ చావ్లా, జస్‌ప్రీత్ బుమ్రా, క్వ్యానా మఫాకా, మహ్మద్ నబీ, సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ గోపాల్, ల్యూక్ వుడ్, విష్ణు వినోద్, అర్జున్ టెండూల్కర్, నేహాల్ వధేరా, కుమార్ కార్తికేయ, శివాలిక్ శర్మ, అన్షుల్ కాంబోజ్, ఆకాష్ మధ్వల్, నువాన్ తుషార, డెవాల్డ్ బ్రూయిస్.

## కేఎల్ రాహుల్ టీమ్‌కు ఎదురు దెబ్బ..

హైదరాబాద్,ఏప్రిల్3అక్షరం న్యూస్)
ఐపీఎల్ 2024లో కేఎల్ రాహుల్ కెప్టెన్సీలోని లక్నో సూపర్ జెయింట్స్ నిలకడగా రాణిస్తోంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు మ్యాచ్‌లు గెలిచి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. అయితే ధనాధన్ లీగ్ మధ్యలోనే ఆ జట్టుకు పెద్ద షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ శివమ్ మావి మొత్తం లీగ్‌కు దూరమయ్యాడు. పక్కటెముక గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో ఫాస్ట్ బౌలర్ శివమ్ మావి ఐపీఎల్ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఆగస్ట్ 2023 నుంచి ఈ గాయంతో బాధపడుతున్న మావి, లీగ్ ప్రారంభం నాటికి కోలుకుంటాడని భావించారు. అయితే అది సాధ్యం కాలేదు. కాగా గత ఎడిషన్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడిన శివమ్ మావికి ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు.

## సచిన్ ని విమర్శించి మరోసారి అభిమానులకు టార్గెట్ గా మారిన 'పాండ్య'..!



హైదరాబాద అక్షరం న్యూస్)
ఈ ఐపీఎల్ 2024 సీజన్ స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యకు అంతగా కలిసి రాలేదు. రెండు విజయవంతమైన సీజన్లు గుజరాత్ టైటాన్స్‌తో ఆడిన పాండ్య.. ఆ తర్వాత., ముంబై ఇండియన్స్ కి కెప్టెన్ గా తిరిగి వచ్చాడు. ఈ ఛాన్సును కొత్త అధ్యయంగా మలుచుకోవడానికి ప్రయత్నించాడు హార్థిక్ పాండ్య. కాకపోతే ప్రస్తుతం ముంబై ఇండియన్స్ టీం చాలా దారుణంగా ఆడుతోంది. దీంతో కెప్టెన్ గా వ్యవహరిస్తున్న హార్దిక్ పాండ్యా పై మరింత ఒత్తిడి జరిగింది. మొదటినుంచి ముంబై ఇండియన్స్ కెప్టెన్ గా రోహిత్ శర్మ కాకుండా హార్దిక్ పాండ్యను చేయడం ముంబై ఫ్యాన్స్ అసలు ఒప్పుకోవట్లేదు. ఇప్పుడు వరకు ఈ సీజన్ లో జరిగిన మూడు మ్యాచ్ లలో ముంబై ఇండియన్స్ ఓటమి చూసింది. హార్థిక్ పాండ్య కెప్టెన్ గా ముంబై ఇండియన్స్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. ప్రస్తుతం పాయింట్స్ పట్టికలో ముంబై ఇండియన్స్ చివరి స్థానంలో ఉంది. ఈ దెబ్బతో పాండ్య మీద విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఇకపోతే హార్థిక్ పాండ్య కి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వీడియో దెబ్బకి హార్దిక్ పాండ్యని క్రికెట్ ఫ్యాన్స్ మరింతగా రోస్ట్ చేస్తున్నారు. ఈ వీడియోలో హార్దిక్ పాండ్య మ్యాచ్ ప్రారంభానికి ముందు సచిన్ టెండూల్కర్ ను ఇగ్నోర్ చేసినట్లుగా కనబడుతోంది. ఇకపోతే సచిన్ ముంబై ఇండియన్స్ సపోర్ట్ టీంలో ఒక మెంబర్. ఆ వీడియోలో సచిన్ టెండూల్కర్ పిచ్ పై నడుస్తున్న సమయంలో హార్థిక్ పాండే దాని పక్కనే ఉండి ప్రాక్టీస్ చేస్తున్నట్లు కనపడుతోంది. అయితే సచిన్ తో కలిసి కెప్టెన్ గా ఉన్న పాండ్య పిచ్ చూడడానికి కాస్త కూడా ఆసక్తి చూపించకపోవడంతో ఈ వీడియో వైరల్ గా మారింది. అయితే అదే సమయంలో రోహిత్ శర్మ సచిన్ ను గమనించి ఆయన దగ్గరికి వెళ్లి ఆట గురించి చర్చించాడు. ఇక అలాగే సన్ రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ లో కూడా ముంబై ఇండియన్స్ బౌలింగ్ కోచ్ లతీష్ మలింగను కూడా హార్దిక్ పట్టించుకోలేదని ఆరోపణలు గట్టిగా వినపడుతున్నాయి. దీంతో ముంబై ఇండియన్స్ అభిమానులు టీంని గెలిపించడం చేతకాదు కానీ.. ఇలా ఆటిట్యూడ్ చూపించడానికి మాత్రం ముందుంటాడు అంటూ హార్దిక్ పాండ్యాపై ఘాటు విమర్శలకు దిగారు. తన తోటి ప్లేయర్లు అలాగే సీనియర్లపై కనీస మర్యాద చూపించాల్సిందని మరికొందరు హార్దిక్ పాండ్యాపై విమర్శలు చేస్తున్నారు.

## మంత్రి పదవికి రాజీనామా చేసి, ఎంపీగా పోటీ చేయండి

- బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పదవికి రాజీనామా చేసి కరీంనగర్ నుండి ఎంపీగా, బండి సంజయ్ పై పోటీచేయాలని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ సవాల్ విసిరారు. బుధవారం మండలంలోని ముల్కనూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ దీక్ష చేస్తుంటే మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయన పై అసత్య ఆరోపణలు చేయడంతో పాటు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. బండి సంజయ్ పట్ల మంత్రి ప్రభాకర్ మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవడంతో పాటు నష్టపోయిన రైతులకు నష్టపరిహారంతో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఊసకోయిల కిషన్, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, బొజ్జపూరి పృథ్వి, అయిత సాయి, భైరవోని అనిల్, మాడుగుల అజిత్, రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపిటిసి



**వరంగల్ జిల్లా/ఖానాపూర్ మండలం/ ఏప్రిల్ 3 అక్షరం న్యూస్:** మండలంలోని బుధరావు పేటలో నర్సంపేట శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం బుధరావు పేట కాంగ్రెస్ నాయకుడు గఫుర్ కుమారుడు ఉబెదుల్లా ఆక్సిడెంట్ లో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేసిన బుధరావు పేట ఎంపీటీసీ1 బిక్కి లింగమ్మ మురళి ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధు తెలంగాణయువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీమోడెం ఎల్లాగౌడ్, బుధరావు పేట కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్ మైనార్టీ కమిటీ ప్రధానకార్యదర్శి ఖాదర్ పాషా, సీనియర్ నాయకులు లడ్డ యాకుబ్ ,సలీం,యాకుబ్ పాషా ఖానాపూర్ మండల్ యూత్ ఉపాధ్యక్షుడు పల్స ప్రశాంత్ యూత్ అధ్యక్షుడు మోలుకల మురళి, ఉపాధ్యక్షుడు నజీర్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు

- ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో చేరిక



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్):** తెలంగాణ జాగృతి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మూల రాము, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సమక్షంలో మంగళవారం బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మూల రాముకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన మూల రాము మాట్లాడుతూ విశ్వ గురువుగా ఉండే భారతదేశానికి పునర్ వైభవం తీసుకొచ్చేందుకు ప్రధాని మోదీ నాయకత్వంలో పనిచేసేందుకు బిజెపిలో చేరినట్లు ఆయన తెలిపారు. అవినీతి రహిత పాలన కోసం అహర్నిశలు పాటుపడుతున్న బిజెపిలో కొనసాగుతానని అన్నారు. భారతదేశ సనాతన ధర్మాన్ని కాపాడటం బిజెపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, దొంగల కొమురయ్య, కిషన్ మూర్చ జిల్లా అధ్యక్షులు గండు సారయ్య తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతులను ఆదుకోవాలని బిజెపి డిమాండ్...!

- జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 03 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు. వేములవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో సహా, ఇచ్చిన హామీలన్నీ ఇప్పటివరకు నెరవేర్చలేదని, రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నిన్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చేపట్టిన రైతు దీక్షకు మద్దతుగా మీడియా సమావేశం ద్వారా కాంగ్రెస పార్టీ ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ ,అకాల వర్షాల ద్వారా పంట నష్టపోయిన రైతులకు ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం ,కౌలు రైతులకు పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయం ,పంట ధరలపై ఐదువందల రూపాయల బోనస్ వంటి హామీలను నెరవేర్చి రైతులను ఆదుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వంద రోజుల్లో రైతులకు ఎలాంటి హామీని నెరవేర్చక పోవడంతో తమ పార్టీ రైతులకు మద్దతుగా దీక్షలు చేపడుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారం పోయాక రైతులు గుర్తుకొచ్చారని, తమ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా రైతులకు అండగా ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నుండి తమ అభ్యర్థి బండి సంజయ్ రెండు లక్షల మెజార్టీతో గెలుస్తానన్న ఆశాభవం వ్యక్తం చేశారు. సమావేశంలో బిజెపి జిల్ల ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోల కృష్ణ స్వామి జిల్ల ఉపాధ్యక్షులు గోపాడి సురేందర్ రావు,సిరికొండ శ్రీనివాస్ ,జిల్ల కార్యదర్శి బుర్ర శేఖర్ గౌడ్, మోహన్ రావు,మండల అధ్యక్షులు గొట్టె రామచంద్రం, పొంచెట్టి రాకేష్, మహాకాళీ శ్రీనివాస్ ,గంగరాజు, సురువు వెంకట్, జింక అనిల్, బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# కేంద్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే





- తాండ్ర వినోద్ రావు...

**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 3 (అక్షరంన్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు అధికంగా గెలుపొంది, కేంద్రంలో తిరిగి బీజేపీ ప్రభుత్వం రానున్నదని ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ధీమా వ్యక్తం చేశారు. వైరాలోని పరుచూరి గార్డెన్ లో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని, వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు. అందుకే మోడీ పాలనను దేశ ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా బిడ్డను.. ఇక్కడి సమస్యలు తెలిసిన వాడిని... మీరు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మీ సమస్యలపై పార్లమెంటులో గళమెత్తుతానన్నారు. బీజేపీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెలుగుదేశం, జనసేన, ఎమ్మార్పీఎస్ తో పాటు కుల సంఘాలతో గ్రామ గ్రామాన దూసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ప్రధాన కార్యదర్శులు భూక్యా శ్యామ్ రాథోడ్, నున్నా రవి,పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోవూరు నాగేశ్వరరావు,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరు రమేష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్, జిల్లా కార్యదర్శి బండారు నరేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్, పార్లమెంట్ ఇంచార్జి శ్రీకాంత్, అసెంబ్లీ ఇంచార్జి రుక్మరావు, జిల్లా నాయకులు ఏపూరి శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

- కేవైసీఎస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఉష




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 3 :** తెలంగాణ తొలి దశ ఉద్యమంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తొలి అమరుడైనటువంటి దొడ్డి కొమురయ్య కురుమ 97వ జయంతిని కె వై సి ఎస్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, రఘునాథపల్లి ఎంపీటీసీ పేర్నె ఉషా రవి కురుమఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆమెమాట్లాడుతూ దొడ్డ కొమురయ్య స్ఫూర్తితో యువత విద్య మరియు రాజకీయంలో ,ముందుండి కురుమ రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని సూచించారు, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో కె వై సి ఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు పేర్ని రవికురుమ , దావరా యాకయ్య, గుండా వెంకటయ్య, అబ్బ సాయిలు, మాల యాకయ్య, పేర్ని నరసింహులు, బడితే శ్రీనివాస్ , బాల బోయిన శ్రీనివాస్ , కొలుపుల నాగరాజు, దేవర రంజిత్, బడితే బీరయ్య, మాయ రాములు, దేవర కుమార్, కొమురయ్య, పేర్ని మల్లేష్ , ప్రసాద్, లెనిన్, వెంకటేష్, అనిల్, పరశురాములు, నరసింహులు, రాజు, వీరస్వామి, యాదగిరి, కృష్ణ, అనిల్ , నరసయ్య , శంకరయ్య , కురుమ సంఘం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ప్రజలు పాపాల నుండి విముక్తి పొంది.. స్వస్థతలోకి రావాలి...






- వినోభానగర్ ఆరాధనలో పాస్టర్ శ్యామ్ పాల్

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 3 (అక్షరంన్యూస్):** ప్రజలు పాపాల నుండి విముక్తి పొంది స్వస్థతలోకి రావాలంటే యేసుక్రీస్తుకు లోబడి ఉండాలని మణుగూరు ఫాస్టర్ శ్యామ్ పాల్ అన్నారు. మంగళవారం రాత్రి జూలూరుపాడు మండలం వినోబా నగర్ గ్రామంలో జరుగుతున్న సృష్టికర్త యేసుక్రీస్తు రాజ్యసవార్త పండుగల్లో భాగంగా రెండవ రోజు ఆయన హాజరై ప్రసంగించారు. మనం చేసిన తప్పులు, పొరపాట్లు నుండి ప్రభువును నమ్ముకుని ఆయన ఆజ్ఞానుసారం నడుచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ద్వేషాన్ని వీడి మంచి మార్గంలో ప్రయాణించాలని, మానవ జన్మ గొప్పదని, యేసు క్రీస్తును నమ్ముకుని మరలా తప్పులు చేయొద్దన్నారు. తొలుత పాస్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచి మంచి మార్గంలో ప్రయాణించే విధంగా సూచనలు చేయాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతో కూడిన భావాలను అలవాటు చేయాలన్నారు. రెండో రోజు ఆరాధనకు క్రైస్తవ సోదరులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అజయ్ బాబు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ హామీలు మోసపూరితం...

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ.



**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండల కేంద్రంలో రైతులకు మద్దతుగా ఉండాలని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి పార్టీ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ హజరై మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు 2 లక్షల రుణమాఫీ వెంటనే చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నాడని, కాని ఇప్పటివరకు రుణమాఫీ చేయకుండా రైతులకు బ్యాంకు నోటీసులు పంపి మోసం చేసిందని, వరి పంటపై క్వింటాలకు 500 రూపాయలను బోనస్ గా ఇస్తామని ఆ బోనస్ గురించి వ్యవసాయ అధికారులతో ఇంతవరకు కూడా చర్చ జరపలేదని,రైతులకు ఖచ్చితంగా క్వింటాలకు 500 రూపాయల బోనస్ ను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మూడు నుండి ఐదు ఎకరాలు కలిగిన రైతులకు రైతుబంధు ఇస్తానని వాటిని సకాలంలో రైతులకు ఇవ్వలేదని రైతులతో పాటు కౌలుదారులకు కూడా రైతు బంధు ఎకరాకు 15,000 ఇస్తానని ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని, రేవంత్ రెడ్డి భూ సమస్యల కోసం ధరణిని తీసుకువచ్చాడని అది కేవలం కాగితాల వరకే పరిమితమైందని, జిల్లా సచివాలయం ముందు ప్రజావాణిలో వేల మంది దరఖాస్తులు చేసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క భూ సమస్య కూడా పరిష్కరించబడ్డ దాఖలాలు లేవని, రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలను ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంతవరకు కూడా ఈ హామీలేవి ఇవ్వకుండా అస్తమానం కేసీఆర్ ను అనేక కుంభకోణాలు చేశాడని విమర్శిస్తున్నాడని, అసలు నష్టాల్లో ఉన్న తెలంగాణలో "జనాలకు నెరవేర్చలేని హామీలిచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది"అని, కాబట్టి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఆరు గ్యారంటీల దరఖాస్తులలో సరైన పద్ధతి లేదని ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నేతృత్వంలో రైతుల పక్షాన పోరాటం చేయడానికి బిజెపి పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు.రాష్ట్ర మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ ఎంపీ బండి సంజయ్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తూ తన స్థాయిని తగ్గించుకుంటున్నాడని, ఎన్నికల్లో కరీంనగర్ నుండి పోటీ చేసే ధైర్యం లేక హుస్నాబాద్ లో పోటీ చేసి స్థానిక కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేసాడని ఆరోపించారు. బండి సంజయ్ నిధుల విషయంలో కరీంనగర్ అభివృద్ధి పై కాంగ్రెస్ నాయకులకు, పొన్నం అనుచరులకు చర్చకు వచ్చే దమ్ముందా అని సవాల్ చేశారు.ఇప్పటికైనా ప్రతిపక్షాలను అనవసరంగా విమర్శించడం మానుకుని రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే విషయంలో ప్రభుత్వం పూర్తి ఆలోచన చేసి వెంటనే వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మాజీ ఎంపీపి దొంగల రాములు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,బిజెపి తిమ్మాపూర్, మానకొండూర్ మండలాల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాపాక ప్రవీణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, పబ్బ తిరుపతి, బామాండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం

- అవకాశం కల్పించిన సీనియర్, మహిళ, జూనియర్ న్యాయవాదులకు కృతజ్ఞతలు
- బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేస్తా బార్ అసోసియేషన్ అధ్యక్షులు : లక్కినేని సత్యనారాయణ



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.03/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా తోట మల్లేశ్వరరావు , జనరల్ సెక్రటరీగా ఎమ్మెస్సార్ రవిచంద్ర, జాయింట్ సెక్రటరీగా సందుపట్ల ప్రవీణ్ , ట్రెజరర్ గా అరకల కరుణాకర్, లైబ్రరీ సెక్రెటరీగా ఎం.డీ.సాధిక్ పాష , గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా దూదిపాల రవికుమార్, లేడీ రెప్రజెంటేటివ్ గా నల్లమల ప్రతిభ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు అవకాశం కల్పించిన సీనియర్, మహిళ, జూనియర్ న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు బాధ్యతతో బార్ అభివృద్ధికి సమిష్టిగా పాటు పడతానన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి...

- మాల మహానాడు డిమాండ్



**జ్యోతి నగర్ ఏప్రిల్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** భారతరత్న బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలనీ పెద్దపల్లి జిల్లా మాల మహానాడు ఆఫ్ ఇండియా అధ్యక్షుడు దళిత రత్న డా. దేవి లక్ష్మీ నరసయ్య. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కు విజ్ఞప్తి చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలే మూల కారణమన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన ఆర్థిక సంస్కరణ విధానాల మీద రూపొందిన ఈరోజు ప్రపంచం లో రూపాయి విలువ తట్టుకొని నిలబడింది అంటే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలు కారణమని అంతటి గొప్ప మహనీయుని ఫోటోను ఈ ఏప్రిల్ 14 జయంతి సందర్భంగా కరెన్సీ నోట్లపై ముద్రించి ఆ మహనీయుని సేవలకు గుర్తింపుని ఇవ్వాలని అన్నారు.. ఈనెల ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా గతంలో ఎన్నడు జరపని విధంగా ఈసారి నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను దళిత రత్న డాక్టర్ దేవీ లక్ష్మీనరసయ్య మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరారు .

## రైతులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని చర్యలు తీసుకుంటాం

- డి ఆర్ డి ఎ అధికారి రవీందర్



**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 03(అక్షరం న్యూస్):** వరి ధాన్యం కేంద్రాలను బుధవారం ప్రారంభించిన పెద్దపల్లి జిల్లా డిఆర్డిఏ అధికారి రవీందర్ స్థానిక వివరాలకు వెళ్తే మండలంలోని కొలనూర్, ఓదెల,పొత్కపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా రవీందర్ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని ఎందుకంటే రైతు బాగుంటే దేశం బాగుంటుంది వ్యవసాయ అధార్ధత రాష్ట్రం కాబట్టి రైతు బాగుంటేనే మనం బాగుంటాం అదేవిధంగా రైతులకు ఇచ్చే గన్ని సంచులను చినిగిపోయినవి రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు అదేవిధంగా రైతులకు చేరువలో కొనుగోలు కేంద్రాలు పెట్టడం చాలా సంతోషకరమని అన్నారు అదేవిధంగా దాన్యం కనీస మద్దతు ధర ఏ గ్రేడు 2203/-, సాధారణ రకం కు 2183/- ధర కలదు.కావున రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడలు ,రాళ్లు లేకుండా శుభ్రపరచాలన్నారు .తేమ 17 %శాతం కంటే తక్కువగా ఉండాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ భాస్కర్, డీపీఎం రవి, ఎపిఎం లతా మంగేశ్వరి ,సీసీలు మారెళ్ళ శ్రీనివాస్ ,విజయ, రాజకుమారి ,మల్లయ్య ,కొమురయ్య , ఆపరేటర్ పవన్ కుమార్,అకౌంటెంట్ భవాని లతోపాటు కమిటీ సభ్యులు, బుక్ కీపర్స్,రైతులు, హామాలీలు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య
-పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లో నిర్వహించిన 5కే రన్ లో పాల్గొన్న ఆర్డిఓ




**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -03 అక్షరం న్యూస్:** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహించిన ఓటరు అవగాహన 5కే రన్ లో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య ఏ.సి.పి. క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ లతో కలిసి పాల్గొని జెండా ఊపి 5కె రన్ ను ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి అమర్ నగర్, మసీద్ చౌరస్తా, జండా చౌరస్తా, సుభాష్ విగ్రహం, కమాన్ మీదుగా తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు 5కే రన్ ను నిర్వహించారు. లిపెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ,లి రాబోయే లోక్ సభ ఎన్నికల దృష్ట్యా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, నమోదైన ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించు కోవాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసు కోవాలని, జాబితాలో తమ పేరు లేని పక్షంలో వెంటనే నూతన ఓటరుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు సమర్పించాలని, పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మే 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరు పాల్గొని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేష్,తహాశీల్దార్ రాజ్ కుమార్, మునిసిపల్, రెవెన్యూ ఉద్యోగులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలలో ఆరింటిని పార్లమెంట్ ఎన్నికల్లోగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

-కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం
-రైతుబందు ఎకరానికి 15000 వెంటనే ఇవ్వాలి
-కౌలు రైతులకి కూడా రైతు బందు ఎకరానికి 15000 ఇవ్వాలి
-వెంటనే రెండు లక్షల రుణ మాఫీ చేయాలి
-ఎస్సారెస్పీ నీటిని చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలి
-రైతులకు క్షమాపణ చెప్పిన తర్వాతే కేసీఆర్ జిల్లాలో పర్యటించాలి.
-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్



**చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి నియోజకవర్గంలో రైతులు సాగునీరు కోసం, ప్రజలు త్రాగునీరు కోసం అల్లాడుతుంటే రోమ్ నగరం తగలబెడుతుంటే నిరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు కాంగ్రెస్ నాయకులు ఏమాత్రం ప్రజలను పట్టించుకోవడంలేదని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. చొప్పదండి పట్టణంలో అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీ లలో ఆరు పూర్తిగా అమలు చేసి కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల్లో ప్రజల ముందుకు రావాలని, లేకపోతె ప్రజలే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెపుతారని అన్నారు. రైతు బందును ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా పది హేను వేల రూపాయలు ను ఎటువంటి నిబంధనలు లేకుండా రైతులు అందరికి వెంటనే ఇవ్వాలని అన్నారు. అలాగే కౌలు రైతు లకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా పది హేను వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ కి అతీ గతీ లేదని ధ్వజ మెత్తారు. ఎస్సారెస్పీ నీటిని చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని అన్నారు.పూర్తిగా వ్యవసాయం పై ఆధారపడ్డ నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించవలసిన కాంగ్రెస్ నాయకులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా చొప్పదండి నియెజక వర్గంలోని రాగంపేట, రెవెల్లి మొదలుకొని కోడిమ్యాల మండలాల్లో ఎన్ని చెరువులు, కుంటాలు ఎన్ని నింపారో ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. రైతుల వరి ధాన్యానికి 2200 కేంద్ర మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన 500 కలిపి చెల్లించాలని లేనట్లయితే రైతులతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రైతులకు ఇచ్చినటువంటి రైతు రుణమాఫీ, పంట నష్ట పరిహారం అమలు చేయకుండా రతులను మోసం చేసిన కేసీఆర్ ఏ మొఖం పెట్టుకుని జిల్లాలో పర్యటిస్తారని ఆయన నిలదీశారు. చొప్పదండి నియోజకవర్గంలో తానే స్వయంగా పదివేలు పంటనష్ట పరిహారం ఇస్తామన్న కేసీఆర్ రైతులకు క్షమాపణ చెప్పి జిల్లాలో పర్యటించాలని ఆయన డిమాండ్ చేశారు. గద్దెకు ఎక్కిన 5 రోజుల్లో 2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో రైతులు నిలదిస్తారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్,చొప్పదండి, గంగాధర, కోడిమ్యాల, బోయినపల్లి, మాల్యాల మండలాల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, కొల అశోక్, రేకులపల్లి రవీందర్ రెడ్డి, గుడి రవీందర్ రెడ్డి, నెరేళ్ల శ్రావణ్ రెడ్డి, చొప్పదండి పట్టణ బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు వడ్లూరి సుధాకర్,నాయకులు చిల్ల శ్రావణ్, గుండేటి శివశంకర్, జిట్టా కుమార్, వెంకటరమణ రెడ్డి, చల్ల అనూష్, గంగు సంపత్ తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ ప్రజల ఆదరణ మరువలేనిది

- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యం....
- తాగు, సాగునీరు, రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారంవైపు అడుగులు వేస్తున్నాం...
- పాల్వంచ పట్టణ ప్రాంతాల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని విస్తృత పర్యటన



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.03/ అక్షరం న్యూస్:** నియోజకవర్గ ప్రజల ఆదరణ మరువలేనిదిని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడు, కుంటినాగులగూడెం, వికలాంగుల కాలనీ, జయమ్మ కాలనీ, వెంగళరావు కాలనీ, బొల్లేరుగూడెం, టీచర్స్ కాలనీ, శ్రీనగర్ కాలనీ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నన్ను నమ్మి అసాధారణ మెజారిటీ ఇచ్చి శాసన సభ్యుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి వార్డులో ప్రతి పల్లెలో అంతర్గత రోడ్లు డ్రైనేజీలు త్రాగు, సాగునీరు శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక రచించి ఉన్నామని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. పలు వార్డులలోని ప్రజలు కూనంనేనిని శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, చెరుకూరి శేఖర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శేనగరపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, ముత్యాల కిరణ్, వైఎస్ గిరి, సత్యనారయణ, జకరయ్య, ఎస్.కె.పాషా, ఆదినారాయణ, అఫ్సర్, లక్ష్మి, ప్రసాద్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# భాజపా పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి

**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ఏప్రిల్ 3 అక్షరం న్యూస్:** నియోజకవర్గంలో సిటిజన్ క్లబ్ హాల్ లో నర్సంపేట నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహ రాములు అధ్యక్షతన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించనైనది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తనేని ధర్మారావు , మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆజ్మీరా సీతారామ్ నాయక్ వరంగల్ జిల్లా అధ్యక్షులు. గంట రవికుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి హాజరైయ్యారు .అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ... మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆజ్మీరా సీతారాం నాయక్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బూత్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు. డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..గత 10సంవత్సరముల నుండి నేటి వరకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన రోజు నుండి ఈరోజు వరకు కేంద్రం ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందిన లాభార్థులను ప్రత్యక్షంగా ప్రతి కార్యకర్త వారిని కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మరొక సారి మోడీ ని ఆశీర్వధించాలి అని కోరడం జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంట్ కో కన్వీనర్ శ్రీ.కట్ల రాంచందర్ రెడ్డి, అసెంబ్లీ ప్రభారీ శ్రీ.చందుపట్ల సత్యపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ.కంభంపాటి పుల్లారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ.రేసు శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్స్,మరియు జిల్లా ఐటీ %డ% సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, యువమొర్చా అధ్యక్షులు ఎర్రోగల్ల భరత్ వీర్, జిల్లా పదాదికారులు, మండల అధ్యక్షులు, ఇంఛార్జిలు, శక్తికేంద్ర ఇంఛార్జిలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 25 నుండి ఎంపీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరణ..

- కలెక్టర్ విపి గౌతమ్, సీపీ సునీల్ దత్




**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 3 (అక్షరంన్యూస్):** ఈ నెల 18న లోకసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందని, ఈనెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి లోకసభ ఎన్నికల ఏర్పాట్లపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటిని ఉంటుందని అన్నారు. నూతన కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, నామినేషన్ ఫారాలు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. పోటీచేసే అభ్యర్థి దేశంలో ఎక్కడైనా ఓటరుగా నమోదయివుండాలని, ప్రపోజర్లు ఆయా నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదై ఉండాలన్నారు. ఓటరు జాబితాలో ఓటరుగా నమోదైనది, లేనిదీ తనిఖీ చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 14 వరకు ఓటరుగా నమోదుకు అవకాశం ఉన్నప్పటికీ, ఆలస్యం చేయక వెంటనే నమోదులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 5న 52987 ఎపిక్ కార్డులు పంపిణీ చేసినట్లు, 54866 కార్డులు ప్రింటింగ్ కొరకు ఇచ్చినట్లు ఆయన అన్నారు. జిల్లాలోని 1459 పోలింగ్ కేంద్రాలన్నిటిలో అన్ని కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. కనీస సౌకర్యాల కల్పనతో పాఠశాలలు బాగుపడతాయన్నారు. 600 పోలింగ్ కేంద్రాల్లో బాత్ రూమ్ కమ్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన అన్నారు. తీవ్ర ఎండల దృష్ట్యా త్రాగునీరు, నీడకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ జారీకి చర్యలు చేపడతామన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. 3620 మంది పీవో ఏపీవో లకు శిక్షణ ఇచ్చినట్లు, ఇవిఎం ల నిర్వహణపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణా కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్లు, ఇడిసి లు ఎన్నికల విధుల సిబ్బంది నుండి తీసుకున్నట్లు ఆయన అన్నారు. ఏప్రిల్ చివరి వారంలో రెండో శిక్షణా ఏర్పాటుచేయనున్నట్లు ఆయన అన్నారు. ఇవిఎం ల మొదటి విడత ర్యా%శీ%డమైజేషన్ ద్వారా ఏ ఏ సెగ్మెంట్ ఏ ఇవిఎం లు వెళ్ళాలో ఆన్లైన్ ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామన్నారు. శిక్షణా, అవగాహన కార్యక్రమాల నిర్వహణకు 146 ఇవిఎంల కేటాయింపు చేశామన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సి-విజిల్, టోల్ ఫ్రీ 1950 పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, జిల్లాలో 12 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 15 ఎస్ఎస్టీ, 15 ఎఫ్ఎస్టీ, పోలీసుల ద్వారా ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 54 కేసులు నమోదుచేసినట్లు, 359 లీటర్ల మద్యం, ఒక కిలో గంజాయి , 77 లక్షల 10 వేల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. 50 వేలకు పైబడి నగదుతో ప్రయాణిస్తున్నప్పుడు సంబంధిత నగదు డాక్యుమెంట్లు వెంట ఉండాలన్నారు. జిల్లాలో ఎటువంటి లా అండ్ ఆర్డర్ ఫిర్యాదులు రాలేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ నవ నిర్మాణం కోసం జన్మించిన మహానేత మోడీ

- పెద్దపల్లి ఎంపీగా గోమాసని గెలిపించండి
- కందుల సంధ్యారాణి, రామగుండం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్





**జ్యోతి నగర్ ఏప్రిల్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించడానికి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి స్వచ్ఛందంగా ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. ఎన్నికల షెడ్యూలు ఇంకా రాకముందే ముందస్తుగా ప్రచార కార్యక్రమాల్లో అగ్రస్థానంలో ఉంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిలో చేరిన సంధ్యారాణి ప్రస్తుతం చురుకైన పాత్ర పోషిస్తూ బిజెపి శ్రేణులను ఆకట్టుకుంటున్నారు. సీనియర్ లీడర్లతో కలిసిపోతూ కార్యకర్తలు పరివార క్షేత్ర ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తూ ప్రచారాన్ని పకడ్బందీగా ఉధృతం చేస్తున్నారు.

## వైభవంగా రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర





**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 03 అక్షరం న్యూస్:** మానకొండూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో మానకొండూర్, శ్రీనివాస్ నగర్, సదాశివపల్లి గౌడ సంఘాల ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా 5 సంవత్సరాలకు ఒకసారి జరిగే రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు, మంగళవారం పోచమ్మ బోనాలు, ఎల్లమ్మ తల్లి బోనాలు నిర్వహించగా బుదవారం ఎల్లమ్మ తల్లి జాతరను అంగరంగ వైభవంగా గౌడ కులస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్గొండ తిరుపతి గౌడ్, మానకొండూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నగర్ మాజీ సర్పంచులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, భాగ్య, రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్గొండ తిరుపతి గౌడ్, పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వాహనాలను తనిఖీ చేసిన తల్లాడ ఎస్సై కొండలరావు..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 3 (అక్షరంన్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు తల్లాడ, అన్నారుగూడెం గ్రామాల సమీపంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్లు, తదితర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎక్కడ నుంచి వస్తున్నారు.. వాటికి సంబంధించిన బిల్లులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదును తీసుకెళ్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులందరూ తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. లేనిపక్షంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కానిస్టేబుల్ మల్లిఖార్జున్, రంజింత్, సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే పై చర్యలేవి....?

- ఆధారాలతో ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్నా చర్యలు శూన్యం
- ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఏప్రిల్.03 /అక్షరం న్యూస్:** ఎన్నికల కోడ్ ఉల్లంఘించి సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది యెర్రా కామేష్ అధికారులను ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 16వ తేదీ నుండి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ ఇవేమీ తనకు పట్టనట్లు గత నెల 23వ తేదీన స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎన్నికల నిబంధనలను అతిక్రమించి పాల్వంచ మండల పరిధిలోని తోగ్గూడెం, జగన్నాథపురం గ్రామాల్లో అనుమతులు లేకుండా సమావేశాలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఆధారాలతో సహా అసిస్టెంట్ ఎన్నికల అధికారి అయిన ఆర్డీఓకు, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కు, పార్లమెంట్ ఎన్నికల అధికారి ఖమ్మం కలెక్టర్ కు, రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఎలక్షన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా కు పేపర్ క్లిపింగ్స్, ఫోటోలతో సహా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్న చర్యలు తీసుకోకపోవడంలోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు. అధికారులు తక్షణమే స్పందించి ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే పై, సిపిఐ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, కాటబోయిన వసుంధర, ఎజ్జల సురేష్, సిర్ల మణిసాయి తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి






- ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో 5 కే రన్ కు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పీ రోహిత్ రాజు
- ఓటు హక్కు ప్రాముఖ్యత తెలియజేసేందుకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు జిల్లా కలెక్టర్

**భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి /ఏప్రిల్.03/ అక్షరం న్యూస:** 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవడంతోపాటు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం "ఐ ఓట్ ఫర్ ష్యూర్" అనే నినాదంతో 5 కే రన్ నిర్వహించారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి జండా ఊపి 5కే రన్ ప్రారంభించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ మీదుగా మార్కెట్ యార్డ్ వరకు ఈ 5కే రన్ సాగింది .వివిధ శాఖల అధికారులతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాములయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని ప్రతీ పౌరునికి సమాన విలువ కలిగిన ఓటు హక్కును రాజ్యాంగం మనకు కల్పించిందని, ఎన్నికల్లో వయస్సు అర్హత, ఓటరు జాబి తాలో పేరు గల ప్రతీ ఒక్కరు ఓటు హక్కును విని యోగించుకోవాలన్నారు. పోలింగ్ శాతం పెంచేందుకు కళాజాత, ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో అర్హులైన వారందరు ఓటు హక్కు వినియోగించుకోవాలి అన్నారు. ఎన్నికల నేపథ్యంలో స్వీప్‌లో భాగంగా వాక్ టూ పోలింగ్ బూత్, ఓటు వినియోగం, ప్రాముఖ్యత తెలియజేసేందుకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 2024, ఏప్రిల్ 1 వరకు 18 ఏళ్లు నిండిన వారంతా ఏప్రిల్ 15లోగా తమ వివరాలను నమోదు చేసుకొని నూతన ఓటరు కార్డు పొందాలని కోరారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లు ఓటు వేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, ఏ ఆర్ఓ కాశయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా యువజన మరియు క్రీడలు శాఖ అధికారి పరందామరెడ్డి, జడ్పీ సీఈవో ప్రసూనారాణి, ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్య, తూనికలు మరియు కొలతల శాఖ అధికారి మనోహార్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా పరిపాలన అధికారి గన్య, ఎన్నికల సూపరిండెంట్లు ధారా ప్రసాద్, రంగ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు మరియు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకనైనా ఇసుక అక్రమ రవాణా ఆపుదాం..!

- ఇసుక అక్రమ రవాణా చేస్తూ బైండ్ ఓవర్ నిబందనలను ఉల్లంఘించిన వ్యక్తికి లక్ష రూపాయల జరిమానా.
- వేములవాడ డిఎస్పీ నాగేంద్రాచరి



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 03 (అక్షరం న్యూస్):** ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. కోనరావుపేట మండలంలోని పల్లిమక్త గ్రామానికి చెందిన అలిపిరి ఆధిరెడ్డి, గతంలో తన యొక్క టీ.ఎస్. 23 ఎటీఆర్ 5685 గల నంబరు ట్రాక్టర్ తో రాత్రివేళల్లో కనగర్తి గ్రామ సమీపంలోని మూల వాగు నుండి అక్రమ రవాణా చేస్తున్న విషయమై గతంలో పి.యస్.కోనరావుపేట నందు ఇసుక అక్రమ రవాణా కేసులు నమోదు అయినవి, తదుపరి అట్టి ఇసుక అక్రమ రవాణా నిలుపుదల చేయాలని హెచ్చరించి మరల ఆ విదంగా చట్టవిరుద్ధంగా అనుమతి లేనిదే ఇసుక చేయకూడదని హెచ్చరించి తదుపరి సత్ప్రవర్తన గురించి తేదీ 23.09.2023 నాడు స్థానిక తహశీల్దార్ ఎదుట ఒక లక్ష రూపాయల వ్యక్తిగత పూచీకత్తు మీద బైండ్ ఓవర్ చేయడమైనది, అయినప్పటికీ సదరు అలిపిరి ఆధిరెడ్డి, అదే విదంగా నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ తేదీ 19.02.2024 నాడు, సుద్దాల గ్రామ శివారులో మరల పోలీసులకు పట్టుబడగా పి.యస్.కోనరావుపేట నందు కేసు నమోదు చేయబడినది, తదుపరి బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించినందున తగు చర్యల గురించి తహశీల్దార్ దగ్గర హాజరుపర్చగా, బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘన కింద ఒక లక్ష రూపాయల జరిమానా విధించగా, సదరు, అలిపిరి ఆధిరెడ్డి, అట్టి లక్ష రూపాయల జరిమానా ప్రభుత్వ ట్రెజరీ నందు చెల్లించినాడు. కావున నిబంధనలకు విరుద్ధంగా ఇక ముందు ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేపట్టినట్లయితే ప్రజా ఆస్తి నష్టం చట్టం ( పి డి పి ఆక్టివ్ ) క్రింద కేసులు నమోదు చేసి ఇసుక రవాణాకు ఉపయోగించే ట్రాక్టర్ ను కోర్టు నందు డిపాజిట్ చేయడం జరుగుతుంది, సదరు ట్రాక్టర్ ఓనర్ మరియు డ్రైవరును రిమాండ్ కు తరలించడం జరుగుతుంది మరియు బైండ్ ఓవర్ నిబంధనల ఉల్లంఘన క్రింద తగు జరిమానా విధించబడునని డిఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు.

### పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు

# తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

- పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.03/ అక్షరం న్యూస్:** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ ప్రసాద్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఆఫీసర్ రంగారావు ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ మరియు భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ మార్చి 31వ తేదీతో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 35 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించి న ఏఎస్సై ప్రసాద్ మరియు హెడ్ కానిస్టేబుల్ రంగారావులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఏ విధమైన సమస్యలు తలెత్తినా వెంటనే తమను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సైలు నరేష్, మదార్ మరియు జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి




**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 3 అక్షరం న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు, నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర్ లో పేదలు ఇండ్లు నిర్మించుకొని మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరం కి అడుగుడుతున్న సందర్భంగా వార్షికోత్సవ సభ సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ అట్టడుగుల ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులు దళితులు పేదలు కార్మికులు అలాగే నిరుద్యోగం విద్య వైద్యం లాంటి అనేక సమస్యలను విస్మరిస్తూ ఈ దేశంలో ప్రజలు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి బ్యాంకింగ్ బిఎస్ఎన్ఎల్ విమానయాను రైల్వేలను బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పడం కోసం ప్రైవేటు కరణ చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుందని అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తంగా కారుచౌకగా ఆధాని కంపెనీకి అప్పజెప్తోందని అలాగే దేశంలో మతాన్ని కేంద్రం చేసుకొని మత విద్వేషాలను రగిలిస్తూ తన పరిపాలన కొనసాగించుకోవడం కోసం మతకల్లహాలను సృష్టిస్తుందని అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో మణిపూర్ లో మనం చూశామని రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మతకలహాలు జరిగే ప్రమాదం ఉందని ఆయన అన్నారు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ రైతులను నష్టం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని దేశంలోని రైతాంగం ముక్తకంఠంతో వ్యతిరేకించారని సుమారుగా సంవత్సరం పాటు జరిగిన ఈ పోరాటంలో 700 మంది అమాయక రైతులను బలిగొన్న చరిత్ర బిజెపికే ఉందని ఆ తర్వాతే రైతు పోరాటాలకు అలోగి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసిందని కానీ ఆ ప్రమాదం ఇంకా పొంచి ఉందని ప్రజలు రైతులు గుర్తించాలని ఆయన కోరారు ఒకపక్క విద్య వైద్యానికి నిధుల కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తూ వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తే వారికి ఉద్యోగ కల్పన చేయడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అందుకే దేశంలో నిరుద్యోగ సమస్య విలయతాండం చేస్తుందని ఈ సమస్యలన్నింటిని పరిష్కరించే బాధ్యతల నుండి బిజెపి తప్పుకుంటుందనిప్రజలను మతం వైపు మత భావాల వైపు ఆలోచింపజేసే విధంగా వారికున్నటువంటి మౌలిక సమస్యలను ప్రజలు గుర్తుంచుకోకుండా వారి ఆలోచనల మీద మత భావాలను బలవంతంగా చొప్పిస్తూ ఈ దేశంలో తన పరిపాలన కొనసాగించడం కోసం ఎంతటి నీచనికైనా ఒడిగట్టే బిజెపిని ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో రాష్ట్రంలో పార్లమెంటు అసెంబ్లీలో కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గిన తర్వాత ప్రజల హక్కులు ప్రజాతంత్ర వాదుల వాదనలకు సమస్త ప్రజానీకానికి సంబంధించిన అనేక సమస్యలను ప్రస్తావించగలిగే కమ్యూనిస్టులు చట్టసభల్లో లేకపోవడం ప్రజలందరికీ తీవ్ర నష్టమని దీన్ని ప్రజలు గమనించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు అందుకే ప్రజలకు బంగం వాటిల్లే నిర్ణయాలను తీసుకునె బిజెపిని ఓడించాలని ఆయన అన్నారు, సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల రంగయ్య మాట్లాడుతూ.. నర్సంపేట పట్టణంలో పేదలు గుడిసెలు వేసుకొని మూడు సంవత్సరాలు గడిచిపోయింది అన్నారు గడచిన మూడు సంవత్సరాల పేదలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ భూకబ్జాదారులు పేదలపై దాడులు దౌర్జన్యాలు చేసి గుడిసెలు కాలపెట్టి భయభ్రాంతులకు గురిచేసిన చెక్కుచెదరకుండా నిలబడి మళ్లీ గుడిసెలను నిర్మాణం చేసుకొని అనేక సమస్యలను పరిష్కారం చేసుకోవడం జరుగుతోందని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క పేదవారికి కూడా పట్టాలు ఇచ్చిన పరిస్థితి లేదని అన్నారు, కొత్తగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే గారు పట్టణంలో వేసుకున్నటువంటి పేదలకు గుడిసెలకు కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, రాబోయే కాలంలో పేదల గుడిసెలకు పట్టాలు ఇప్పించి ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలని కోరారు. లిఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, ములుగు జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, సిపిఎం పట్టణ నాయకులు, కందికొండ రాజు,మండల అశోక్ నాయకులు జగన్నాథం కార్తీక్, కలకోట అనిల్, ఎండి ఫరిదా,వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, ఇంద్ర, విలియం కేరి, లక్ష్మి, యాకలక్ష్మి, ఐటిపాముల వెంకన్న, కొండి మల్లయ్య,తోటకూరి రజిత, మల్లేష్, మహేష్, రజిత,రాణి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609